విశాలాంధ్ర



ఏలూరు, పశ్చిమ గోదావరి
కాకినాడ, కోనసీమ
తూర్పుగోదావరి

శుక్రవారం 19 సెప్టెంబరు 2025 8 పేజీలు

4 లక్షల మెట్రిక్ టన్నుల లక్ష్యం

- ధాన్యం రైతుల సమస్యలను ముందుగానే గుర్తించి పరిష్కరించాలి
- రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సేకరణ జరగాలి
- ఈ-పంట, ఈ-కెవైసి నమోదు నూరుశాతం పూర్తి చేయాలి
- కలెక్టర్ కె. వెట్రిసెల్వి దిశా నిర్దేశం

విశాలాంధ్ర-ఏలూరు: రానున్న ఖరీఫ్‌లో ఏలూరు జిల్లాలో 4 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యంగా పటిష్టమైన ప్రణాళికలతో ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి సంబంధిత అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్లోని గౌతమీ సమావేశపు హాలులో గురువారం రానున్న ఖరీఫ్‌లో ధాన్యం సేకరణపై ముందస్తు ప్రణాళికపై నిర్వహించిన సమా వేశంలో అధికారులకు కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ ఖరీఫ్ ధాన్యం సేకరణలో రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. రైతులు ఎదుర్కోబోయే సమస్యలను అధికారులు ముందుగానే గుర్తించి వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవా లన్నారు. జిల్లాలో ప్రస్తుత ఖరీఫ్‌లో లక్షా 91 వేల 534 ఎకరాలలో ఖరీఫ్ సాగవుతుండగా, 5 లక్షల 74 వేల 552 మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా ఉందని, దానిలో 4 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యంను రైతుల నుండి మద్దతు ధరకు సేకరించేలా అధికారులు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలన్నారు. ఖరీఫ్‌లో ధాన్యం తేమ శాతంను అనుసరించి క్వింటాలుకు కామన్ రకమును రూ. 2369, గ్రేడ్ ఏ రకమును రూ. 2389ల చొప్పున ప్రభుత్వం నిర్దేశించిన కనీస మద్దతు ధరకు కొనుగోలు చేయనున్నట్టు తెలిపారు. జిల్లాలో గత సంవత్సరం 3.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యంగా నిర్ణయించామని, ప్రస్తుత ఖరీఫ్‌లో గత లక్ష్యానికి అదనంగా 50 వేల మెట్రిక్ టన్నులతో మొత్తం 4 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యంగా నిర్ణయించా మన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియకు ముందే గ్రామ స్థాయిలో ఈ-పంట, ఈ-కెవైసి నమోదు నూరుశాతం పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ధాన్యం కొనుగోలులో ▶మిగతా 2లో..

గేదెల మరణాలు ఆపాలి

- యుద్ధప్రాతిపదికపై వైద్యం
- గ్రామంలో ఒక్క కేసు కూడా పెరగకూడదు : కలెక్టర్ కీర్తి చేకూరి

విశాలాంధ్ర -తాళ్లపూడి : గ్రామంలో ఏ ఒక్క గేదె వ్యాధి బారిన పడకుండా, మరణాలు జరగకుండా తగిన చర్యలు ▶మిగతా 2లో..

పంచాయతీరాజ్‌లో సంస్కరణలు

- గ్రామాల్లో భవన నిర్మాణాలకు ఆన్‌లైన్ అనుమతి
- కార్యదర్శుల చేతివాటానికి చెక్

విశాలాంధ్ర-కొవ్వూరు : పంచాయతీరాజ్ శాఖలో వేగంగా సంస్కరణల అమలు జరుగుతోంది. మొన్నటికి మొన్న గ్రామపంచాయతీలలో డిజిటల్ పద్ధతిలో పన్నులు చెల్లించేందుకు ఒక సాఫ్ట్‌వేర్‌ను కూటమి ప్రభుత్వం అమల్లోకి తెచ్చింది. ఇప్పుడు తాజాగా గ్రామాల్లో భవన నిర్మాణాలకు ఆన్‌లైన్‌లోనే అనుమతి ఇచ్చేలా మరో సాఫ్ట్‌వేర్ అమల్లోకి తెస్తుంది. ఈ విధానం వచ్చే ఏడాది జనవరి 1 నుంచి అమలులోకి రాబోతోంది. వివరాలకు వెళ్తే.. పట్టణ స్థానిక సంస్థల్లో అమల్లో ఉన్న ఈ విధానాల్లో డెవలప్మెంట్ పర్మిషన్ మేనేజ్మెంట్ సిస్టం(డిపి ఎమ్మెస్)ను పంచాయతీలకు అనుసంధానం చేయనున్నారు. పట్టణాభివృద్ధి సంస్థల పరిధిలోని అన్ని పంచాయతీలలో ఇదే విధానం లో అనుమతులు ఇవ్వనున్నారు. పురపాలక, పంచాయతీరాజ్ శాఖల మధ్య ఇప్పటికే చర్చలు జరిగాయి. పంచాయతీల్లో కొత్త ఇల్లు భవన నిర్మాణాలకు అనుమతులకు ఇప్పటివరకు పారదర్శకమైన వ్యవస్థ లేదు. చాలా చోట్ల నేతల ప్రమేయంతోనే అనుమతులు లేకుండా నిర్మాణాలు జరుగుతున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. పంచాయతీ కార్యదర్శులు జిల్లా, పట్టణ ప్రణాళిక అనుమతులు తీసుకున్న నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు జరుగుతున్నాయి. కార్యదర్శులు కొందరు భవన నిర్మాణ దారులతో కుమ్మక్కు కావటంతో పంచాయతీ లకు రావాల్సిన ఆదాయానికి గండి పడు తోంది. అనుమతుల్లో పారదర్శక జవాబు దారీతనం పట్టణ స్థానిక సంస్థల్లో అమల్లో ఉన్న విధానాన్ని అమలులోకి తేవాలని ప్రభుత్వం ఆరు నెలల క్రితమే అమలు చేసేందుకు ఏర్పాట్లు చేసినా కొన్ని సాంకేతిక ఫీజుల విషయంలో తలెత్తిన సమస్యలతో తాత్కాలికంగా వాయిదా వేశారు. వీటి పరిష్కారానికి ▶మిగతా 2లో..

పారిశ్రామిక పార్కుల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలి

కలెక్టర్ చదలవాడ నాగరాణి

విశాలాంధ్ర -భీమవరం: జిల్లాలో పారిశ్రామిక పార్కుల ఏర్పాటుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదేశించారు. గురువారం కలెక్టర్ తన చాంబర్లో పరిశ్రమలు, నైపుణ్యాభివృద్ధి సంస్థ, పర్యాటకం, ఎంప్లాయిమెంట్, కెవిఐబి అధికారులతో సమావేశమై పలు అంశాలపై చర్చించారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పారిశ్రామిక పార్కుల ఏర్పాటుకు వివిధ వర్గాలను సమాయత్తం చేసి ప్రోత్సాహక దిశగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కొత్త పరిశ్రమల ఏర్పాటుకు సన్నాహక చర్యలు చేపట్టా లన్నారు. గతంలో పరిశ్రమల ఏర్పాటుకు మంజూరు చేసిన పరిశ్రమలను స్థాపించారా, ఉత్పత్తి కొనసాగుతుందా, మార్కెటింగ్ ఎలా చేస్తున్నారు తదితర వివరాలను అందజేయాలన్నారు. జిల్లా అన్ని రంగాలలో అభివృద్ధి చెందినప్పుడే స్థిరమైన వృద్ధిరేటు సాధించగలమన్నారు. ఖాదీ విలేజ్ ఇండస్ట్రియల్ బోర్డు ఉండే ఎకో ఫ్రెండ్లీ ఉత్పత్తులను పరిశీలించాలన్నారు. కెవిఐబి ద్వారా పీఎంఈజీపి కింద సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ రుణాలను మంజూరు చేయాలని సూచించారు.జిల్లాలో పర్యాటకం అభివృద్ధి చెందేందుకు విస్తృత చర్యలు చేపట్టాలని జిల్లా పర్యాటకశాఖ అధికారిని ఆదేశించారు. నైపుణ్యాభివృద్ధి శిక్షణకు అవసరమైన చర్యలను ▶మిగతా 2లో..

పార్కుల కూలీలకు పిఎఫ్, ఇఎస్ఐ చెల్లించాలి

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడ పార్కుల్లో పనిచేస్తున్న కూలీల సమస్యలు తెలుసుకునేందుకు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ గురువారం కులాయి చెరువు పార్కును సందర్శించారు. ప్రసాద్ ఈ సందర్భంగా మాట్లాడుతూ కాకినాడలో కుళాయి చెరువు పార్కు, గాంధీనగర్ పార్కులో కూలీలు పనిచేస్తున్నారని వారికి సుమారు అయిదు నెలలుగా పిఎఫ్, ఈఎస్ఐ కాంట్రాక్టర్ చెల్లించడం లేదన్నారు. పీఎఫ్, ఈఎస్ఐ సక్రమంగా చెల్లించలేని కారణంగా వారికి వైద్య సదుపాయం అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పార్కుల్లో పనిచేస్తున్న కూలీలకు పిఎఫ్ ఈఎస్ఐ శ్రీలక్ష్మీ గణపతి ఏజెన్సీ కాంట్రాక్టర్ కట్టడం లేదని కాకినాడ కార్పొరేషన్‌లో స్పందనలో ఫిర్యాదు చేసినా స్పందన కరువైందని అన్నారు. కార్పొరేషన్ అధికారులు పార్కులను కాంట్రాక్ట్ ఇచ్చామని, కాకినాడ కార్పొరేషన్‌కు సంబంధం లేదని కుంటి సాకులు చెబుతూ కాంట్రాక్టర్‌కు కొమ్ముకాస్తున్నారని ఆయన అన్నారు. పార్క్ కూలీలకు నెలకు రూ.16,800 వేతనాలు మంజూరు చేస్తున్నామని కార్పొరేషన్ వారు కాంట్రాక్టర్కు బిల్లు పెట్టి మంజూరు చేస్తున్నారని కానీ వారికి నెలకు రూ. 9000 మాత్రమే మంజూరు చేస్తున్నారని ఆయన అన్నారు. పిఎఫ్, ఈఎస్ఐ చెల్లించని కాంట్రాక్టర్‌పై ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకోవాలని, నిర్లక్ష్య వైఖరి విడనాడాలని పార్కు కూలీలకు కాంట్రాక్టర్ నుండి పిఎఫ్, ఈఎస్ఐ కట్టేందుకు అధికారులు చొరవ చూపాలని లేకుంటే ఉద్యమాన్ని ప్రారంభిస్తామని ప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో పార్క్ వర్కర్లు, కూలీలు పాల్గొన్నారు.

తూకంలో అక్రమాలకు పాల్పడితే సహించేది లేదు

విశాలాంధ్ర- పాలకోడేరు : సరుకుల పంపిణీలో తూకాలు తేడా లేకుండా సక్రమంగా ఉండేలా చూసుకోవాలని, అక్రమాలకు పాల్పడితే సహించేది లేదని లీగల్ మెట్రాలజీ ఇన్‌చార్జి ఇన్‌స్పెక్టర్ మోహన్ సూచిం

చారు. గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద మండలంలోని రేషన్ షాపుల కాటాలను తనిఖీ చేసి, సీళ్లు వేశారు. ఈ సందర్భంగా ఆయన డీలర్లతో మాట్లాడుతూ లీగల్ మెట్రాలజీ అధికారులు తరచూ రేషన్ షాపులకు తనిఖీలకు వస్తారని, వారికి రశీదులు చూపించి సహకరించాలని అన్నారు. డబ్బాలతో, గిన్నెలతో తూకాలు వేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మోహన్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లైస్ డిప్యూటీ తహసీల్దార్ ఆదిశేషయ్య, డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు దొంగ కృష్ణ కుమార్, మునీశ్వరరావు, కొల్లా సత్యనారాయణ, పాలంకి జల్లూరి మల్లికార్జున రావు, హైమ రాజేశ్వరి, ఆనంద్, నాగలక్ష్మి, వరలక్ష్మి, టెక్నీషియన్ దాసరి సాయి ఉన్నారు. ఈ కార్యక్రమాన్ని తహసీల్దార్ ఎన్.భారతీ విజయలక్ష్మి, సివిల్ సప్లై డిటి ఆది శేషయ్య పర్యవేక్షించారు.

బాలికలకు సైకిళ్లు పంపిణీ

విశాలాంధ్ర- పాలకోడేరు : పాలకోడేరు మండలం వేంద్ర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన ఆరో తరగతి

విద్యార్థి పిక్కిలి దయామణి, తొమ్మిదో తరగతి విద్యార్థి సాదే సుహాని లకు సి.ఎస్.ఆర్ పథకంలో భాగంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మొగల్లు బ్రాంచిమేనేజర్ ఎస్.ఎన్. డి.ప్రసాదు చేతులమీదుగా సైకిళ్లు అందజేశారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ ప్రసాద్ మాట్లాడుతూ బాలికలు చదువుకోవడం వల్ల సమాజాలు, దేశాలు, మొత్తం ప్రపంచం అభివృద్ధి చెందు తుందన్నారు. బాలిక విద్య ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తుందని అన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు జి.వి.వి.శ్రీనివాస్ మాట్లాడుతూ ఎస్‌బిఐ ద్వారా విద్యార్థులకు మరిన్ని సదుపాయాలు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో ఎం. వెంకట రమణ, జె. శ్రీనివాస్, ఎం. విశ్వనాథరాజు, పంపన సాయిబాబు, శుభోసుబాబు, సి. హెచ్.రాధ, ఫణిరాజేష్, వి.పార్వతి, ఎం.ఎస్. శ్రీనివాసరావు, నాగబాబు, రాజవర్ధని, వి.వి. శ్రీధర్, జె.ఏసుబాబు, ఇ. సునీల్ తదితరులు పాల్గొన్నారు.

మండల స్థాయి క్రీడా పోటీలకు ఏర్పాట్లు

విశాలాంధ్ర-లింగపాలెం: లింగపాలెం మండల స్థాయి క్రీడాపోటీలు ఈనెల 22,23 తేదీలలో

సింగుగూడెం హైస్కూల్లో నిర్వహించనున్నట్లు క్రీడల కోఆర్డినేటర్ ప్రకాష్ రెడ్డి తెలిపారు. ఈక్రీడా పోటీలలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు పాల్గొనవచ్చని తెలిపారు. షటిల్, ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, చెస్, యోగ, అథ్లెటిక్స్ పోటీలు జరుగుతాయని అన్నారు. బాల,బాలికలకు అండర్-14,అండర్-17 విభాగాలలో పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు.వయసును బట్టి కేటగిరికి ఎంపిక చేస్తామని అన్నారు.

చర్యలు చేపట్టాలి

(1వ పేజీ తరువాయి)

చేపట్టాలన్నారు. ఐటిఐలో అప్ గ్రేడేషన్ స్కీం స్కిల్ హబ్ అండ్ స్పోక్ మోడల్ ను అమలు చేయాలని సూచించారు. సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి యు. మంగపతిరావు, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి లోకమాన్, జిల్లా పర్యాటక శాఖ అధికారి ఏవీ అప్పారావు, ఉండి ఐటిఐ ప్రిన్సిపాల్ ఆనంద్ వేణు గోపాల్, కె.వి.ఐ.బి.అధికారి ఆనంద్, ఎంప్లాయిమెంట్ యంగ్ ప్రొఫెషనల్ కృష్ణారెడ్డి, సూపరింటెండెంట్ పీవీసుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.

మరణాలు ఆపాలి

(1వ పేజీ తరువాయి)

యుద్ధ ప్రాతిపదికన సిబ్బంది పని చేయాలని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి ఆదేశించారు. తాళ్లపూడి మండలంలోని పెద్దేవం గ్రామంలో గేదెల వరుస మరణాలు పరిశీలించేందుకు ఆమె గురువారం గ్రామానికి విచ్చేసారు. జమ్ముల శ్రీను, గెద్దం మణికంఠ అనే రైతుల ఇంటి వద్ద రోగం బారిన పడ్డ గేదెలను కలెక్టర్ పరిశీలించి రైతులనుంచి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ వ్యాధి బారిన పడుతున్న గేదెలు ఎక్కువగా సూడి పశువులు, ఈనిన గేదెలు అని తెలుసుకున్న ఆమె వెంటనే అటువంటి గేదెలు గుర్తించి వాటిని నయం చేసేందుకు మందులు అందించి వైద్యం చేసేందుకు తగినంత సిబ్బంది ని కేటాయించాలని పశుసంవర్ధకశాఖ ఏడీని ఆదేశించారు. గేదెల ఆరోగ్య పరిస్థితులను పరిశీలించి వాటికి ముందుగా డి.వార్మింగ్ మందు వేసి అనంతరం రోగం పెరుగుదల లేకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. రైతులు చెప్పిన వివరాలను బట్టి రోగ నిర్ధారణ కు అవసరమైన చర్యలు గురించి అధికారులతో మాట్లాడారు.

ఆర్థికంగా ఆదుకోవాలి

గత 20 రోజులుగా మృతి చెందిన గేదెల రైతులు తామంతా చిన్న సన్న కారు రైతులమని 31 గేదెలు చనిపోయాయని లక్షలాది రూపాయలు నష్టపోయి జీవనాధారం కోల్పోయామని అందువల్ల ప్రభుత్వం నుండి ఆర్థిక సహకారం కానీ, మళ్ళీ లోన్ల ద్వారా గేదెలు ఇప్పించాలని కలెక్టర్‌ను కోరారు. ఈ మేరకు గ్రామ ఉపసర్పంచ్ తోట రామకృష్ణ ఆధ్వర్యం లో కలెక్టర్ కు వినతి పత్రం అందచేశారు.

కలుషిత చెరువే కారణం

గ్రామంలోని సుఖంది చెరువునీరు కూడా గేదెల మరణానికి కారణమని, చెరువు చుట్టు ప్రక్కల మసలుతున్న గేదెలకే ఎక్కువగా ఈ వ్యాధి సోకిందని, చెరువు నీటి లో లెడ్ ఉన్నట్లు లాబ్ టెస్టింగ్ లో తేలిందని రైతు జమ్ముల తెలపగా, ఉపసర్పంచ్ తోట రామకృష్ణ మరికొంత మంది చెరువు నీటిని గేదెలు తాగటం లేదని కలెక్టర్ ముందు వెల్లడించారు. కలుషితంగా ఉన్న చెరువు పై చర్యలు తీసు కోవాలని, గుర్రపుడెక్క తొలగించి శుభ్రం చేయాలని టీడీపీ కి చెందిన రైతులు కోడి శంకరం, గంగరాజు, సిద్దా దుర్గారావు, తీగిరిపల్లి గోపి తదితరులు కోరగా కలెక్టర్ చెరువును కూడా పరిశీలించి వెళ్లారు. వివిధ స్థాయి పశు సంవర్ధక శాఖ అధికారులు, కొవ్వూరు ఆర్డీఓ రాణి సుస్మిత, తహసీల్దార్ లక్ష్మీ లావణ్య, తదితరులు పాల్గొన్నారు.

కొవ్వూరు మండలంలో

కొవ్వూరు మండలం, పంగిడి, కపవరం గ్రామాల్లో కూడా ఇటువంటి వ్యాధిని పద్ద కేసులున్నాయని అధికారులు చెప్పగా వాటిని పరిశీలించేందుకు ఆమె బయలు దేరి వెళ్లారు. పెద్దేవం గ్రామంలో గేదెల వరుస మరణాలు కు కారణం తెలుసు కోవాలంటే పోస్ట్ మార్టం

రిపోర్ట్ ఉండాలని ఆ శాఖాధికారులు సూచిం చగా, బుధవారం మృతి చెందిన గేదెకు గ్రామం లోనే పోస్ట్ మార్టం నిర్వహించారు. కిడ్నీ, లివర్, గుండె కూడా పాడైనట్లు, లోపల నత్తలున్నట్లు తెలువుతున్నారు. వీటి శాంపిల్స్ తీసుకుని ల్యాబ్‌కు పంపు తున్నట్లు మండల పశువైద్యాధికారి వరలక్ష్మి వెల్లడించారు.

సంస్కరణలు

(1వ పేజీ తరువాయి)

ఉన్నత స్థాయిలో ప్రస్తుతం చర్చలు జరుగు తున్నాయి. 300 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఇప్పటివరకు పంచాయతీ కార్యదర్శి అనుమతులు ఇస్తున్నారు. అంతకంటే మించినవి జిల్లా ప్రణాళిక శాఖ అధికారులకు వెళ్తున్నాయి. నిబంధనల ప్రకారం పంచాయతీలకు ఫీజుల్లో రావలసిన వాటా మొత్తాలు పట్టణాభివృద్ధి సంస్థలు సరిగ్గా విడుదల చేయట్లేదు. దీంతో డిపిఎంఎస్ విధానం వచ్చాక ఆదాయం రావాల్సిందేనని పంచాయతీరాజ్‌శాఖ పట్టుపడుతోంది. ప్రభుత్వ స్థాయిలో త్వరలోనే దీనిపై నిర్ణయం తీసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి రాష్ట్రంలోని 13, 326 పంచాయతీలలో 87% వరకు పట్టణాభివృద్ధి సంస్థల పరిధిలో ఉన్నాయి.

వీటిలోనే డిపిఎంఎస్ ప్రభుత్వం భావిస్తోంది. మిగతా 13 శాతం ఉన్న విధానాన్ని కార్యదర్శులు అనుమతిస్తారు. వీటిలోనూ 300 చదరపు మీటర్ల లోపు విస్తీర్ణంలో నిర్మాణాలే ఎక్కువగా జరుగు తున్నాయి. డిపి ఎమ్మెస్ పద్ధతిలో కార్యదర్శుల చేతివాటానికి చెక్ పడనుంది.

టన్నుల లక్ష్యం

(1వ పేజీ తరువాయి)

ఎటువంటి ఇబ్బంది లేకుండా కస్టోడియన్ అధికారులను నియమించాలని, మండల స్థాయిలో ధాన్యం కొనుగోలు కమిటీ ఏర్పాటు చేసి నిరంతర పర్యవేక్షణ చేయాలన్నారు. జిల్లాలో 265 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని, ధాన్యం నాణ్యత, పరిమా ణం, తేమశాతంలో ఎలాంటి తేడా లేకుండా సజావుగా ఉండేలా పక్కా ప్రణాళిక అమలు చేయాలన్నారు. రైతులకు అనువైన విధంగా ధాన్యం సేకరణ కేంద్రాలను రైస్ మిల్లులకు సమన్వయం చేయాలన్నారు. కంప్యూటర్లు గోనెసంచులు, వేయింగ్ మిషన్లు, తేమశాతం కొలిచే పరికరాలు కొనుగోలు కేంద్రాల్లో ఏర్పాటు చేయాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఏర్పాట్లను తహసీల్దార్ తనిఖీ చేయాలన్నారు. గోనెసంచుల సరఫరాలో ఎటువంటి సమస్యలు లేకుండా నాణ్యమైన గోనెసంచులు రైతులకు అందించాలన్నారు.సమావేశంలో పాల్గొన్న రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు, ట్రాన్స్ పోర్టర్లు, తదితరులు ధాన్యం సేకరణలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకుంటామని కలెక్టర్‌కు చెప్పారు. సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ దేవకీదేవి, డిఎస్ఓ అబ్రహం, జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజరు శివరామమూర్తి, జిల్లా వ్యవసాయశాఖ అధికారి ఎస్ కె. హబీబ్ బాషా, ఉప రవాణా కమిషనరు షేక్ కరీం,డిసిఓ శ్రీనివాస్, డిసిఎంఎస్ బిఎం కృష్ణ మోహన్, ఎఫ్‌సిఐ డిఎం కె.పి. రెడ్డి, రైస్ మిల్లర్ల అసోసియేషన్ ప్రతినిధులు, ట్రాన్స్‌పోర్ట్ అసోసియేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్‌తో సేవాభావం, క్రమశిక్షణ దేశభక్తి

విశాలాంధ్ర -భీమవరం: ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ ద్వారా సేవాభావం, క్రమశిక్షణ, దేశభక్తి అలవడుతాయని కేజీఆర్ఎల్ కళాశాల కోశాధికారి గన్నాబత్తుల శ్రీనివాస్ అన్నారు. వెంకట్రామ థియేటర్ కాన్ఫరెన్స్ హాల్లో

గురువారం జాతీయ సేవా పథకం దినోత్సవ బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 5 రోజులపాటు ఎన్ ఎస్ ఎస్ దినోత్సవం సేవా కార్యక్రమాలతో నిర్వహించడం అభినందనీయమన్నారు. నరసాపురం స్వర్ణాంధ్ర కళాశాల ఉపాధ్యక్షులు టి.వి.వి.ప్రసాద్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ఎన్ ఎస్ ఎస్ దినోత్సవం నిర్వహిస్తున్నారని, ఇదే స్ఫూర్తితో తమ కళాశాలలో కూడా నిర్వహిస్తున్నామని అన్నారు. కార్యక్రమ నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ గత 32 ఏళ్లుగా ఆయా కళాశాలల ఎన్ఎస్ఎస్, ఎన్ సీసీ యూనిట్ల, ఆఫీసర్ల తో నిర్వహిస్తున్నామని, ఈనెల 20వ తేదీన భీమవరం కేజీఆర్ఎల్ కళాశాలలో ప్రారంభిస్తున్నామని, 24న ముగింపు కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు.

కరోనాలో కేటాయించిన నిధులు దుర్వినియోగం

జిల్లా అధికారులు దర్యాప్తు చేయాలని డిమాండ్

విశాలాంధ్ర-లింగపాలెం: కరోనా సమయంలో లింగపాలెం మండలానికి కేటాయించిన అరటి పండ్లు, బత్తాయిల పంపిణీలో నిధులు దుర్వినియోగం అయ్యాయని దీనిపై పూర్తిస్థాయిలో విచారణ చేసి చర్యలు తీసుకోవాలంటూ

సమాచార హక్కు చట్టంలో సమాచార హక్కు చట్టం సభ్యులు, న్యాయవాది సముద్రపు వెంకటేశ్వరరావు అధికారులను కోరారు. దీనికి సంబంధించి లిఖితపూర్వకంగా జిల్లా అధికారులకు ఈయన ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు. కరోనా సమయంలో ప్రజలు భయాందోళనతో ఉంటే వెలుగు సిఏలు పండ్లకు కేటాయించిన నిధులను కాజేసారని ఆరోపించారు. మూడు అరటి పళ్ళు ఖరీదును రూ.380గా ఆడిట్‌లో నమోదు చేశారని దీనికి సంబంధించిన ఆడిట్ రిపోర్టును సమాచార హక్కు చట్టంలో తనకు అందజేయాలని అధికారులను కోరారు. లింగపాలెం మండలంలో వెలుగు సిఏలు అవినీతి,అక్రమాలకు పాల్పడు తున్నారని పలుకుబడి ఉన్న సీఏలు అవినీతి చేసినా చర్యలు ఉండటం లేదని అమాయకులైతే విధుల నుంచి తొలగిస్తున్నారని ఆరోపించారు.మఠం గూడెం పంచాయతీ చంద్రన్నపాలెంలో లక్షలాది రూపాయలు డ్వాక్రా మహిళల డబ్బులు కాజేసిన సీఏ నుంచి రెండేళ్లు దాటుతున్న సొమ్మును రికవరీ చేయలేక పోయారని ఆరోపించారు. ములగలంపాడు సిఏ అవినీతికి పాల్పడినట్లు బహిరంగంగా వెలుగు కార్యాల యం వద్ద ఆందోళన చేసినా చర్యలు ఎందుకు తీసుకోలేదంటూ ప్రశ్నించారు. పాచ్చనగరంలో నగదు అవినీతిలో సిఏ పాత్రపై దర్యాప్తే లేదని ఈయన అన్నారు. మహిళా సభ్యులకు గుర్తింపు కార్డులు అంటూ వసూళ్ళ చేసిన నిధులు ఏమయ్యాయని ఈయన ప్రశ్నించారు. దీనికి సంబంధించి వాస్త వాలు వెలుగులోకి రావాలని అన్నారు. మండలంలో ఏళ్ల తరబడి పనిచేస్తున్న 11 మంది సిఏలను కేవలం కక్ష సాధింపుతో తొలగించారని ఇది అన్యాయమైన సంఘటనంటూ సమాచార హక్కు చట్టం మెంబర్ పేర్కొన్నారు. మహిళ సభ్యులలో ఉన్న నిరక్షరాస్య తను ఆసరాగా చేసుకుని సీఏలు అక్రమాలకు పాల్పడుతున్నారని ఉన్నతాధికారులు దీనిపై చర్యలు చేపట్టి తగు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి మార్కింగ్

విశాలాంధ్ర- ఉంగుటూరు: ఉంగుటూరు మండలం రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి

అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. హైవే, పంచాయతీ రాజ్, రెవెన్యూ, రైల్వే శాఖ అధికారులు పలుమార్లు పరిశీలించారు. గురువారం కైకరం వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి మార్కింగ్ చేశారు. ఉంగుటూరు తహశీల్దార్ పూర్ణచంద్రప్రసాద్, వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు.

గ్రామాల్లో పారిశుధ్యం లోపిస్తే చర్యలు తప్పవు : జెడ్పీ సీఈవో శ్రీహరి

విశాలాంధ్ర - ఉంగుటూరు : గ్రామంలో పారిశుధ్యం లోపిస్తే పంచాయతీ కార్యదర్శులపై చర్యలు తీసుకుంటామని జిల్లా పరిషత్ సీఈవో శ్రీహరి హెచ్చరించారు.

గురువారం ఉంగుటూరు మండలం బొమ్మిడి గ్రామంలో ఆయన పారిశుధ్య కార్యక్రమాలను పరిశీలించారు. ఈ సందర్భంగా సీఈఓ బొమ్మిడి గ్రామంలో వీధుల వెంబడి నడుస్తూ గ్రామపంచాయతీ వారు ప్రతి ఇంటి నుంచి చెత్త సేకరిస్తున్నది లేనిది అడిగి తెలుసుకున్నారు. ఆయన ప్రజలతో మాట్లాడుతూ గృహస్థులు వారి ఇంట్లోని చెత్తను తడి చెత్త పొడి చెత్త కింద వేరుచేసి పంచాయతీ వారికి అందించా లన్నారు. ఇంటి ఆవరణలో కంపోస్టు గొయ్యిని తవ్వించుకుని అందులో తడి చెత్తను వేసి ఎరువుగా మారేలా చేస్తూ గ్రామంలో పారిశుధ్యానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో చంద్రశేఖర్, బొమ్మిడి కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కోటేశ్వరరావుకు డాక్టరేట్

విశాలాంధ్ర -భీమవరం: ఎస్.ఆర్.కె.ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ట్రిబుల్ ఈఈఈ అసిస్టెంట్ ప్రొఫెసర్ డి.అనంత కోటేశ్వర రావుకు అన్నామలై విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రదానం చేసిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వి.మురళీకృష్ణం రాజు తెలిపారు.

ఈ సందర్భంగా యాజమాన్యం తరపున కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ సాగి రామకృష్ణ నిశాంత్ వర్మ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ కోటేశ్వరరావు మాట్లాడుతూ అన్నమలై విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ డాక్టర్ సి.శశి పర్యవేక్షణలో కో గైడ్ గా కళాశాల సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ పి.కాంతారావు పర్యవేక్షణలో " పవర్ క్వాలిటీ ఇంప్రూవ్మెంట్ ఇన్ గ్రిడ్ కనెక్టెడ్ మైక్రో గ్రిడ్ సిస్టం విత్ ఎడాప్ట్ కంట్రోల్ స్కీమ్స్ " అనే అంశంపై తాను చేసిన పరిశోధనకు గాను యూనివర్సిటీ డాక్టరేట్ ప్రదానం చేసిందన్నారు. ఈ సందర్భంగా ట్రిబుల్ ఈఈఈ విభాగం హెడ్ డాక్టర్ బి.హెచ్.ఆర్.కె.వర్మ, సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ పి.కాంతారావు డాక్టర్ కోటేశ్వరరావును అభినందించారు.

సాంకేతికతను అందిపుచ్చుకోవాలి

విశాలాంధ్ర -భీమవరం: ప్రపంచ వ్యాప్తంగా సమాచార సాంకేతిక రంగాల్లో విప్లవాత్మకమైన మార్పులు వస్తున్నాయని వాటిని అందిపుచ్చుకోవాలని టెక్ మహేంద్ర కంపెనీ సీనియర్ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ బి.సతీష్, రీకండ్రెస్ట్ టెక్ సొల్యూషన్స్ వ్యవస్థాపకుడు డి.భరత్ అన్నారు. డిఎన్ఆర్ కళాశాలలో రోబోటిక్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పై గురువారం కళాశాల ప్రిన్సిపాల్ జి.మోజెస్ అధ్యక్షతన అవగాహన సదస్సు నిర్వహిం చారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోబోటిక్ ఆర్టిఫిషి యల్ ఇంటెలిజెన్స్‌తో సాఫ్ట్‌వేర్ కంపెనీల్లో పనిచేసే వారిలో కొంతమంది నిరుద్యోగులు అయ్యే అవకాశాలు ఉన్నాయని అన డంలో ఎలాంటి సంశయం లేదని, భవిష్యత్తులో అవకాశాలు పెరుగుతాయన్నారు. విద్య, వైద్యం, శాస్త్ర, సాంకేతిక, ఉత్పాదక, సేవా రంగాల్లో ఇవి ప్రముఖ పాత్ర వహిస్తాయని తద్వారా ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని అన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళలకు వైద్య పరీక్షలు

విశాలాంధ్ర-ద్వారకాతిరుమల: ద్వారకాతిరుమల మండలం జి.కొత్తపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రధాన మంత్రి స్వస్త్ నారీ స్వశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. మండలంలోని సీహెచ్ పోతేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు జి. యజ్ఞశ్రీ ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమాన్ని కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ లంకా సత్యనారాయణ, స్థానిక సర్పంచి కస్సే శ్రీహరిరావు, సొసైటీ చైర్మన్ రేగంటి రాంబాబు,ప్రారంభించారు. మహిళలు బీపీ, షుగర్, రక్తహీనత పరీ క్షలు చేయించుకుని, వైద్యుల సలహా మేరకు మందులు తీసుకున్నారు. కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్యకేంద్రం సిబ్బంది. అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

పెరియార్ పోరాట స్ఫూర్తి ఆదర్శనీయం

విశాలాంధ్ర - ఏలూరు: ప్రజలందరికీ సమాన హక్కుల కోసం,స్త్రీ పురుష సమానత్వం కోసం,కుల నిర్మూలన కోసం అవిశ్రాంతంగా పోరాడిన పెరియార్ రామస్వామి పోరాట స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని ప్రముఖ నాస్తికులు డాక్టర్ పెరియార్, సీపీఐ ఏలూరు జిల్లా సహాయ కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు.

తమిళనాడుకు చెందిన పెరియార్ రామస్వామి జయంతి కార్యక్రమాన్ని ఏలూరు స్ఫూర్తి భవన్లో ఏపీ హేతువాద సంఘం ఆధ్వర్యంలో కే రామాంజనేయులు అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ పెరియార్, బండి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నాస్తికోద్యమ పితామహుడు, మానవతా వాది, సంఘసంస్కర్త,ద్రావిడ ఉద్యమ వ్యవస్థాపకుడు, హేతువాది పెరియార్ రామస్వామి జీవితం చాలా ఆదర్శ వంతమైందని పేర్కొన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, జ్యోతిరావు పూలే,తర్వాత వరుసలో పెరియార్ రామస్వామి సామాజిక విప్లవకారుడుగా ఖ్యాతి పొందారని వారు పేర్కొన్నారు.సాంస్కృతిక విప్లవానికి నాంది పలికారని, సమాజంలో పేదలు అభివృద్ధి చెందాలంటే పేదలకు భూమిపై హక్కు ఉండాలని ఉద్యమించిన మహోన్నత వ్యక్తి రామస్వామి అని కొనియాడారు. నేటి పాలకులు మతోన్మాద చర్యలను,కుల ఉన్మాద చర్యలను ప్రేరేపిస్తున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సమాజంలో కులరహిత,మతసామరస్య వాతావరణం తీసుకురావడం కోసం మానవ వాదులను తయారు చేయవలసిన ఆవశ్యకత హేతువాదుల మీద, నాస్తికుల మీద ఉందని వారన్నారు. ఈ సమావేశానికి ప్రముఖ హేతువాద నాయకులు కే రామాంజనేయులు అధ్యక్షత వహించగా సీనియర్ న్యాయవాది వాకాడ రాజారావు, ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస్ డాంగే, డి. రవికుమార్, కె. నరసింహం, డి.గంగాధర్‌రావు, కే సత్యనారాయణ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు పుప్పాల కన్నబాబు, వరక శ్యామల, బుగత జగన్నాథం, ఎం. క్రాంతి కుమార్, గేదెల నాగేశ్వరరావు, కనకం జగన్, డి. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-కొయ్యలగూడెం : రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆరోగ్య భద్రత కోసం ప్రత్యేకంగా ప్రవేశపెట్టిన స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ వైద్య శిబిరాలను మహిళలంతా వినియోగించుకోవాలని, మహిళల్లో వచ్చే వివిధ రకాల క్యాన్సర్ వ్యాధులకు కూడా వైద్య పరీక్షలు నిర్వహించి, వ్యాధి నిర్ధారణ చేసి మందులు అందజేయనున్నట్లు ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారిణి తస్లీమా పేర్కొన్నారు.

స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రెండవ రోజు పరివార్ అభియాన్ వైద్య శిబిరాన్ని ఏర్పాటుచేసి మహిళలకు అవగాహన కల్పించారు. ముఖ్య అతిథులుగా హాజరైన టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కమిటీ సభ్యురాలు గంగిరెడ్ల మేఘలాదేవి, ఎంపీటీసీ ఘంట శ్రీనివాసరావు మాట్లాడుతూ కుటుంబంలోని మహిళ ఆరోగ్యంగా ఉంటే కుటుంబమంతా సంతోషకరంగా ఉంటుం దన్నారు. ఈ వైద్య శిబిరాలలో మహిళలంతా తమ ఆరోగ్యాన్ని వైద్యుల చేత పరీక్షించుకుని తగిన మందులను వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఉమా శంకర్, పంటి వైద్యులు శ్రీనివాస్, డాక్టర్ సౌభాగ్య, సి. హెచ్.వొ గంగాదేవి,పి. హెచ్.ఎన్ సుభద్ర కుమారి, ఎం.పి. హెచ్.ఎస్ మంగారావు, ఎం.ఎల్. హెచ్.పిలు,ఎ.ఎన్.ఎమ్ లు,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

పి-4ను విజయవంతం చేయాలి

విశాలాంధ్ర -భీమవరం: పేదరికం లేని సమ సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని సిపిఓ కంతిపూడి శ్రీనివాసరావు అన్నారు. పి- 4 కార్యక్రమం అమలులో భాగంగా గురువారం పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో జిల్లా ప్రణాళికా శాఖ గ్రామ, వార్డు సచివాలయ సిబ్బందికి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదరికంలేని సమాజ నిర్మాణానికి రాష్ట్ర ముఖ్యమంత్రి అత్యంత ప్రతిష్టాత్మకంగా పి-4 కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టారన్నారు. ప్రభుత్వ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలన్నారు. ఈ నెల 20 నుండి 30వ తేదీ లోపు మార్గదర్శిల ద్వారా బంగారు కుటుంబాలకు పొందుతున్న సహాయాన్ని సిబ్బంది పరిశీలించాలన్నారు. కార్యక్రమంలో విజయవాడ ప్లానింగ్ శాఖ తరపున అసిస్టెంట్ డైరెక్టర్ రోహిణి కుమారి, జిల్లాలోని గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

నూజివీడును ఎన్టీఆర్ జిల్లాల్లో కలపాలి

విశాలాంధ్ర -నూజివీడు : నూజివీడును ఏలూరు జిల్లా నుంచి తప్పించి ఎన్టీఆర్ జిల్లాలో కలపాలని కోరుతూ శుక్రవారం న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో నూజివీడు మంత్రి సారథి క్యాంపు కార్యాలయం వద్ద నిరసన చేపడుతున్నట్లు

న్యాయవాదులు ప్రకటించారు. గురువారం కోర్టు ప్రాంగణంలో న్యాయవాదులు మాట్లాడుతూ ఎన్నికల ప్రచార సమయంలో అధినేత చంద్రబాబు నాయుడు నూజివీడును ఎన్టీఆర్ జిల్లాలో కలుపుతామని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. నూజివీడు నియోజకవర్గం ఎన్టీఆర్ జిల్లాలో కలపాలన్నది నూజివీడు ప్రాంతవాసుల అభిలాష అని అందుకు అనుగుణంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. న్యాయవాదులు చేపడుతున్న నిరసన కార్యక్రమానికి అన్ని పక్షాల ప్రజలు మద్దతు ప్రకటించాలని వారు కోరారు.

వందే భారత్ రైలు త్వరలో ప్రారంభం

విశాలాంధ్ర - నరసాపురం :చెన్నై-విజయవాడ మధ్య నడుస్తున్న వందే భారత్‌ను త్వరలో నరసాపురం వరకు పొడిగిస్తున్నట్లు విజయవాడ రైల్వే డిఆర్ఎం నరేంద్ర పాటిల్ తెలిపారు.

నరసాపురం రైల్వే స్టేషన్లో రూ. 30 కోట్లతో చేపట్టిన అమృత్ భారత్ స్టేషన్ నిర్మాణ పనులను గురువారం పరిశీలించారు. ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా దసరా దీపావళికి ప్రత్యేక రైళ్లు నడుపుతామన్నారు. కోటిపల్లి నరసాపురం రైల్వే లైన్ పనులు పూర్తయితే విజయవాడ-విశాఖల మధ్య ట్రాఫిక్‌కు అనుగుణంగా రైళ్లు నడుపుతామని పేర్కొన్నారు. కార్యక్రమంలో సీనియర్ డీఈఈ సురేష్‌బాబు, పలువురు ఉన్నతాధికారులు, స్టేషన్ మేనేజర్ మధుబాబు తదితరులు పాల్గొన్నారు.

అంబులెన్స్‌లు ప్రారంభం

విశాలాంధ్ర- తాడేపల్లిగూడెం : రాష్ట్రవ్యాప్తంగా కూటమి ప్రభుత్వం పేదలకు ఉచిత వైద్య సేవలను అందించే 108 అంబులెన్స్‌లను గురువారం తాడేపల్లిగూడెం క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర విప్, శాసన సభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ ప్రారంభించారు.

నరేంద్ర మోదీ పుట్టినరోజు వారోత్సవాలలో భాగంగా తల్లి బిడ్డ పరిపూర్ణ ఆరోగ్యంగా ఉండాలన్న లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రిలో పేదవారికి ఉచిత సేవలను అందిస్తున్నారని స్పష్టం చేశారు. గ్రామాలలో స్త్రీలను అత్యంత వేగవంతంగా ఆసుపత్రులకు చేర్చేందుకై అంబులెన్సులు ప్రజలకు చేరువులో ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్తనపల్లి కాశి, పుల్లా బాబి, అడపా ప్రసాద్, నీలపాల దినేష్ యాదవ్, అడ్డగర్ల సూరి, గుండుమోగుల సురేష్, ఎర్రంశెట్టి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి నూతన ట్రస్ట్ బోర్డు కృషి చేయాలి

విశాలాంధ్ర- ఉంగుటూరు: ఆలయ అభివృద్ధికి నూతన ట్రస్ట్ బోర్డు కృషి చేసి భక్తుల మన్ననలను పొందాలని ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు అన్నారు. గురువారం ఉంగుటూరు భీమేశ్వర స్వామి దేవస్థానం నూతన ట్రస్ట్ బోర్డు ప్రమాణస్వీకారం జరిగింది. ఛైర్మన్‌గా నారాయణం హనుమంతరావు, మరో 8 మంది సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా పలువురు భీమేశ్వర దేవస్థానం చైర్మన్, ధర్మకర్త సభ్యులను పూలమాలలు వేసి అభినందించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచి బందారు సింధు మధుబాబు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

విద్యుత్ ఉద్యోగుల ఆందోళన

విశాలాంధ్ర -భీమవరం: తమ న్యాయమైన డిమాండ్లు నెరవేరేవరకు దశలవారీగా పోరాటాలు చేస్తామని విద్యుత్ ఉద్యోగుల జేఏసీ హెచ్చరించింది. రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా భీమవరం విద్యుత్ సర్కిల్ కార్యాలయం వద్ద విద్యుత్ ఉద్యోగులు గురువారం రెండో రోజు కూడా పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, అపరిమితమైన మెడికల్ పాలసీని అమలు చేయాలని, 2004 వరకు ముందు విధుల్లో చేరిన ఉద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగాల మాదిరి పిఐఎఫ్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. గ్రేట్ 2 లైన్మెన్ లను పర్మినెంట్ చేయాలని, బకాయిపడిన కరువు భత్యాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అన్ని విభాగాల్లో ఖాళీలు పోస్టులు భర్తీ చేయాలని, పని ప్రమాణాల ప్రకారం అదనపు పోస్టులు మంజూరు చేయాలని విద్యుత్ నాయ కులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు శ్రీకాంత్, వి.చలపతిరావు, ఎం.శ్రీనివాసరాజు, ఆరేటి నాగమురళీ కృష్ణమూర్తి, సుబ్రహ్మణ్యం, బాలకృష్ణ, పి.శ్రీనివాసరావు, ఎం.సురేష్, మోజెష్, కుటుంబరావు పెద్దఎత్తున విద్యుత్ ఉద్యోగులు పాల్గొన్నారు.

ఆరోగ్యకరమైన మహిళలతో బలమైన కుటుంబం

విశాలాంధ్ర-టి నరసాపురం: ఆరోగ్యకరమైన మహిళలతోనే బలమైన కుటుంబం ఏర్పడుతుందని వైద్యాధికారిణి జె. కల్పనారాణి తెలిపారు. తెడ్లం గ్రామంలో స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా టి నరసాపురం ప్రాథ మిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి కల్పనా రాణి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారిణి కల్పనా రాణి మాట్లాడుతూ మహిళలు పౌష్టికాహారం తీసుకుంటూ కుటుంబ సంక్షేమంపై

పూర్తి అవగాహన పెంచుకోవాలని సూచించారు. అసంక్రమిత వ్యాధుల కోసం మహిళలు వైద్య పరీక్షలు చేయించుకోవాలని ఆమె తెలిపారు. గర్భిణీలు డాక్టర్ సలహా ప్రకారం వైద్య పరీక్షలు చేయించుకుంటూ మందులు వాడాలని ఆమె తెలిపారు. మహిళ లందరూ స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని వినియోగించు కోవాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో కేతిరెడ్డి వీరారెడ్డి (చినబాబు),గంధ్ర కృపాకర్ రెడ్డి, దించినాల బ్రహ్మం, యలమంచి భాను ప్రసాద్, బందారు నాగేశ్వరరావు, రాచప్రోలు నవీన్, పిహెచ్ ఎన్ కొవ్వాడమ్మ , కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సొంగా సిద్ధు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరు వ్యాధులపై అవగాహన కలిగి ఉండాలి

విశాలాంధ్ర - గణపవరం: గణపవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కొమ్మర ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌లో స్వస్థ నారి శశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం గురువారం పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ పల్లికొండ కిరణ్మయి, డాక్టర్ కమతం ఓంకార్ నాథ్ ఆధ్వర్యంలో

మహిళలకు ఆరోగ్య కార్యక్రమాలపై అవగాహన కల్పిస్తున్నారు. చికిత్స ,పరీక్షలు, ప్రత్యేక వైద్య నిపుణుల సేవలను ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం హెచ్‌డబ్ల్యూసి ద్వారా అసంక్రమిత వ్యాధుల స్క్రీనింగ్, క్యాన్సర్ స్క్రీనింగ్ ప్రసూతి సంరక్షణ, తల్లి బిడ్డ సంరక్షణ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం, రక్తహీనత స్క్రీనింగ్, మరియు రుతు పరిశుభ్రత పీఎంజేఏవై వందనా కార్డు, పోషణ అభియాన్, రక్తదానం, క్షయవ్యాధి స్క్రీనింగ్, ఆయుష్ సేవలు, అధిక రక్తపోటు, మధుమేహం, నోటి క్యాన్సర్ వ్యాధులపై ఈ శిబిరాలలో అవగాహన కల్పిస్తున్నామని వైద్యాధికారులు తెలిపారు. గురువారం 212 మందిని పరీక్ష చేసి కౌన్సిలింగ్ ఇస్తూ అవసరమైన వారిని ఆస్పత్రికి పంపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కురెళ్ళ వెంకటరత్నం, కవల రాంబాబు, మద్దాల మహంకాళి, పాల్గొన్నారు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ జాలాది విల్సన్ బాబు మాట్లాడుతూ 30 సంవత్సరాలు పైబడిన మహిళలు తప్పనిసరిగా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం మంచిదన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

వీఆర్ఏలకు పే స్కేల్ అమలు చేయాలి

విశాలాంధ్ర - ముదినేపల్లి : వీఆర్ఏలకు పేస్కేలు అమలు చేసి నామినీలకు వీఆర్ఏలుగా నియమించాలని మండల వీఆర్ఏల సంఘం అధ్యక్షులు యాళ్ళ రాజేష్ డిమాండ్ చేశారు. రాష్ట్ర రెవిన్యూ వీఆర్ఏల సమస్యల పరిష్కారం కోరుతూ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు ముదినేపల్లి రెవెన్యూ కార్యాలయ ప్రాంగణంలో గ్రామ సేవకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన వారికి పదోన్నతులు, కారుణ్య నియామకాలు చేపట్టాలన్నారు. ఎంతోకాలంగా సమస్యలు పరిష్కరించడం లేదన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఏర్పాటు చేసిన కార్యక్రమాల ప్రక్రియకు వీఆర్ఏలు సంఘటితంగాఉండి పరిష్కరించుకోవాలన్నారు. ఈనెల 22న జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పరిసే రాఘవేంద్రరావు , ఉపాధ్యక్షులు గొల్ల స్వాతి, కోశాధికారి కాగిత వసంతరావు, బలరామ్, సురేష్, ప్రసాద్, నూర్జహాన్, శివపార్వతి, భవాని, గంగాధర్రావు, అన్నామణి, సునీత, సాయి, ముసలయ్య, కోటేశ్వరరావు, సుమతి, చంద్రకాంత్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

నరసాపురం: వీఆర్ఏల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఆ గ్రామ రెవెన్యూ సహాయకులు జిల్లా

సంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం వద్ద గురువారం ధర్నా నిర్వహించారు. దీనిలో భాగంగా ఆ సంఘ జిల్లా నాయకుడు మోటూరి మోషే రాపాక వరప్రసాద్ ఆధ్వర్యంలో డివిజన్ అధ్యక్షుడు మోటూరి మోషే, మండల అధ్యక్షుడు రాపాక వరప్రసాద్, మండల కార్యదర్శి పొన్నపల్లి వంశీ వెంకట రమణ,ఉపాధ్యక్షుడు రామకృష్ణ, కోశాధికారి నీలం నాగ సుబ్బలక్ష్మి, పి.నరేంద్ర,రాట్నాల వెంకటావు, గుండుబోయిన ఫణి, పోకళ్ళ తులసి, ప్రసాద్, నాగేంద్రకుమార్, వెంకట లక్ష్మి, నాగలక్ష్మి, వరదరాజులు తదితరులు దీక్షలో పాల్గొన్నారు. ఏఐటియూసీ, సీపీఐ నాయకులు నెక్కంటి క్రాంతి కుమార్, ఆరేటి మృత్యుంజయ రావు దీక్ష శిబిరాన్ని సందర్శించి వారికి మద్దతు పలికారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ వీఆర్ఏల డిమాండ్లను పరిష్కరించాలన్నారు. పేస్కేల్ అమలు చేయాలని, వేతనాలు పెంచాలని, అర్హతను బట్టి ప్రమోషన్స్ ఇవ్వాలని, రెగ్యులర్ చేయాలని కోరారు. దీక్ష శిబిరాన్ని వీఆర్ఏ సంఘం రాష్ట్ర నాయకులు మిరియాల వెంకటేశ్వరరావు సందర్శించి మద్దతు తెలిపారు.

ఉంగుటూరు: గ్రామ రెవెన్యూ సహాయకుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గురువారం ఉంగుటూరు తహశీల్దార్ కార్యాలయం వద్ద వీఆర్ఏ లు ధర్నా చేసారు. ఈ సందర్భంగా ఆ సంఘం

మండల అధ్యక్షులు మట్ల ఆంజనేయులు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల నుండి గ్రామ సేవకులు చాలీచాలని జీతాలతో పనిచేస్తున్నారన్నారు.

గత ప్రభుత్వ హయాంలో జీతాలు పెంచాలని కోరినా పట్టించుకోలేదన్నారు. కూటమి ప్రభుత్వం గ్రామ రెవిన్యూ శాఖ సహాయకుల జీతాలు పెంచి ఆదుకోవాలని కోరారు. ఈ మేరకు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహశీల్దార్ పూర్ణచంద్ర ప్రసాద్ కు అందజేశారు. ధర్నా లో ఎస్.అప్పారావు, టేకి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఇ-ఆఫీస్ ఫైల్స్ విధానం తప్పనిసరి

విశాలాంధ్ర -భీమవరం: అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఇ-ఆఫీస్ ఫైల్స్ విధానం తప్పనిసరని, జిల్లా ప్రగతికి అన్ని శాఖలు సమన్వయంతో కృషి చేయాలని కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. గురువారం కలెక్టర్ తన క్యాంపు కార్యాలయం నుండి అన్ని శాఖల జిల్లా అధికారులతో ఆయా శాఖలకు సంబంధించిన అంశాలపై జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాల నుంచి కలెక్టర్‌కు వచ్చే ప్రతి దస్త్రం తప్పనిసరిగా ఇ-ఆఫీస్ ఫైల్ విధానంలోనే రావాలని సూచించారు. ప్రభుత్వ కార్యాలయాలలో కాగితం దస్త్రాలను క్రమేపి తగ్గించాలన్నారు. పారదర్శకతకు ప్రతి దస్త్రాన్ని ఆన్ లైన్‌లో ఉంచాలన్నారు. అన్ని శాఖలు ఉత్తమ పనితీరును కనబరిస్తేనే జిల్లా అన్ని రంగాలలో ముందుంటుందని, తద్వారా స్థిరమైన జిడిపిని సాధించగలమన్నారు.

ఆర్థికంగా బలమైన జిల్లాగా పేరుగాంచినా, కొన్ని శాఖల పనితీరును మెరుగుపరచు కోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అక్షరాస్యతలో మెరుగైన ప్రగతిని సాధించాలని, చదివే ప్రగతికి మూలం అన్నారు. జిల్లాలో నిరక్షరాస్యత అనేది ఎట్టి పరిస్థితుల్లో ఉండకూడదన్నారు. ఇందుకు తగిన విధంగా విద్యాశాఖ నిరంతర కృషి చేయాలని సూచించారు. పారిశ్రామికంగా, పర్యాటకంగా అభివృద్ధికి ప్రణాళికలను రూపొందించాలన్నారు. జూమ్ కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

సోషల్ మీడియా వేదికగా అసత్య ప్రసారాలు చేస్తే నాన్ బెయిలబుల్ కేసులు

నూజివీడు డీఎస్పీ ప్రసాద్

విశాలాంధ్ర -నూజివీడు: నూజివీడు మండలం మీర్జాపురం గ్రామంలో సోమవారం ఒక వ్యక్తిని చెట్టుకు కట్టివేసి అమానుషంగా కొట్టిన ఘటనను సోషల్ మీడియాలో కొందరు వ్యక్తుల ద్వారా రెండు కులాల మధ్య చిచ్చును రేకెత్తించే విధంగా పోస్టులు పెట్టడంతో గ్రామంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించారు. దీంతో రంగంలో దిగిన డిఎస్పి కె వి వి ఎన్ వి ప్రసాద్, రూరల్ సిఐ కె రామకృష్ణ తో కలిసి గురువారం ఇరుకులాల పెద్దలతో మాట్లాడదానికి గ్రామానికి చేరుకొని వారితో మాట్లాడారు. ఈ సందర్భంగా డిఎస్పి ప్రసాద్ మాట్లాడుతూ గ్రామంలో ఇరు కుటుంబాల మధ్య జరిగిన వ్యక్తిగత గొడవలను రెండు కులాల మధ్య, రెండు పార్టీల మధ్య గొడవలుగా మార్చి తమ స్వలాభం కోసం సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలను పోస్టులు పెట్టడంతో గ్రామంలో రెండు కులాల మధ్య ఘర్షణ వాతావరణం ఏర్పడడానికి కారణమయ్యారన్నారు. ఎవరైతే సోషల్ మీడియాలో కులాల మధ్య చిచ్చులు పెట్టేలా లా అండ్ ఆర్డర్ సమస్యలను లేవనెత్తే విధంగా అసత్య ప్రచారాలను పోస్టులు పెడతారో అలాంటి వారిపై నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేయడమే కాకుండా బైండ్ ఓవర్ చేస్తామని డీఎస్పీ ప్రసాద్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై జ్యోతిబాసు, గ్రామ పెద్దలు గోళ్ళ లోకేశ్వరరావు, గోళ్ళ వెంకటేశ్వరరావు, దండు బోయిన రవి, మరీదు గాంధీ, గొల్లపల్లి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ కళాశాలలు ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి

మాజీ ఎమ్మెల్యే వాసుబాబు

విశాలాంధ్ర - గణపవరం: ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని కూటమి ప్రభుత్వం తక్షణమే వెనక్కి తీసుకోవాలని రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పీఏసీ సభ్యులు, మాజీ శాసనసభ్యులు పుప్పాల శ్రీనివాసరావు

(వాసుబాబు) అన్నారు. గురువారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు ఈనెల 19న "చలో మెడికల్ కాలేజ్"అనే నినాదంతో బువ్వనపల్లి క్యాంపు కార్యాలయం వద్ద విద్యార్థి, యువజన నాయకులతో కలిసి కరపత్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వాసుబాబు మాట్లాడుతూ ప్రజలకు అత్యుత్తమమైన వైద్య సేవలు అందించాలన్న ఉద్దేశంతో గత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో 17 మెడికల్ కాలేజీలు నిర్మాణం చేస్తే, కూటమి ప్రభుత్వం వాటిని ప్రైవేట్ పరం చేస్తుందన్నారు. ఈ విధానాన్ని పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా 19 వ తేదీన ఏలూరు మెడికల్ కాలేజీలో జరగబోయే "చలో మెడికల్ కాలేజ్" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విద్యార్థి, యువజన విభాగాల సంఘాలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో పుప్పాల వాసుబాబుతో పాటు నిడమర్రు, గణపవరం మండల పార్టీ అధ్యక్షులు సంకు సత్యకుమార్, దండు రాము,నిడమర్రు జడ్పిటిసి నియోజకవర్గ యూత్ అధ్యక్షులు కోడే కాశీ, కమ్మిల భాస్కర్ రాజు, సూర్య బలిజ విభాగ రాష్ట్ర అధ్యక్షులు శెట్టి రాజా, ఉంగుటూరు నియోజకవర్గ బూత్ విభాగం అధ్యక్షులు దండు గోపి రాజు, గాది రాజు జీవీ, కొట్టు నరేష్ పాల్గొన్నారు.

మహిళలు కుటుంబాలకు బలం

విశాలాంధ్ర-దేవరపల్లి : స్వస్థ నారి- ససాక్త్ -పరివార అభియాన ఆరోగ్యవంతమైన మహిళలు -బలమైన కుటుం బాలు " ఈ కార్యక్రమం లో భాగంగా దేవరపల్లి మండలం గౌరీపట్నం ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం మెగా వైద్య శిబిరం నిర్వ హించారు. ఈ కార్యక్రమలో భాగంగా మహిళలకు అవసరమైన పరీక్షలు నిర్వహించి వారికి అవసరమైన మందులు అందజేశారు. గౌరీపట్నం ప్రాథ మిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి. డాక్టర్ జె.సతీష్, మాట్లాడుతూ,ఈ కార్యక్ర మంలో ముఖ్యంగా మహిళలకు గర్భాశయ క్యాన్సర్ ,బ్రెస్ట్ క్యాన్సర్, నోటి క్యాన్సర్ గురించి పరీక్షలు నిర్వహిం చామన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి .సునీత స్త్రీల వైద్య నిపుణులు మరియు డాక్టర్ వి.మనోజ్ కుమార్ , ఎము కల వైద్య నిపుణులు, డాక్టర్ స్వర్ణలత పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ రాయి అన్నపూర్ణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు అంద్రు అనిల్, కొఠారు ధ్రువకాంత్, గుత్తికొండ శ్రీను సి హెచ్ ఓ ఏ శ్రీకృష్ణుడు ఏఎన్ఎంలు ఎం ఎల్ హెచ్ పీ లు ఆశ అంగన్వాడి వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పొలంబడి కార్యక్రమం

విశాలాంధ్ర - దేవరపల్లి : రైతులందరూ సామూహికంగా ఎలుకల నివారణ కార్యక్రమం చేప ట్టి పంటలను పరిరక్షిం చుకోవాలని దేవరపల్లి మండల వ్యవసాయ అధి కారి కమల రాజు పేర్కొన్నారు. దేవరపల్లి ండలం దుద్దుకూరులో గురువారం నారు పొలంబడి కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ వరి పంటలో ప్రధానంగా ఎలుకల నిర్మూల కార్యక్రమం ఒకటని, ఎలుకలు వలన వరి పం టకు ఎంతో నష్టం జరుగుతుందని ఆయన తెలిపారు. ఎలుకల నివారణకు ఎలా మందులు వాడాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పకృతి వ్యవసాయ సిబ్బంది వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

పాడి రైతులపై భారం మోపుతున్న విద్యుత్ శాఖ

సర్పంచ్ స్టాలిన్

విశాలాంధ్ర - కడియం : కేంద్ర ప్రభుత్వం ఎన్ఆర్ఈజీస్ పథకం ద్వారా రైతులకు గోకుల షెడ్డులు నిర్మించుకోవ డానికి తొంభై శాతం సబ్సిడీతో రుణాలు ఇచ్చి పాడి పరిశ్రమను ప్రోత్సహిస్తుంటే, రాష్ట్ర విద్యుత్ శాఖ గోకుల షెడ్డులకు విద్యుత్ కనెక్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న రైతుల నుండి సుమారు ఆరువేల రూపాయల వరకు డిపాజిట్ రూపేణా వసూలు చేస్తూ రైతుల నడ్డి విరు స్తోం దని కడియం మండలం జేగురుపాడు గ్రామ సర్పంచ్ వై సతీష్ చంద్ర స్టాలిన్ విమర్శించారు. అంతే కాకుండా కేటగిరి 2 క్రింద యూనిట్ చార్జీలు వసూలు చెయ్యడం దారుణం అన్నారు. ఇళ్లకు వాడే కరెంటు కేటగిరి 1 లో యూనిట్ చార్జీలు వసూలు చేస్తూ, రైతులు సొంతంగా వేసుకున్న పశువుల పాకలకు కూడా కేంద్ర ప్రభుత్వం ఇచ్చే గోశాలలతో పాటు కేటగిరి 2 లో డబ్బులు కట్టించుకోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో రైతుల పశువుల పాకలకు 125 రూపాయలు డిపాజిట్ కట్టితే విద్యుత్ సర్వీసులు ఇచ్చే వార న్నారు. వ్యవసాయం చేస్తూ నష్టాలతో ఇబ్బందులు పడుతున్న గ్రామీణ రైతులు కొంతమంది పాడి పశువులను పెంచుకుంటూ జీవనోపాదిని మెరుగు పరుచు కోవాలని చూస్తుంటే, విద్యుత్ శాఖ అధిక మొత్తంలో చార్జీలు మోపడం ద్వారా రైతుల నుండి పాడి సంపదను దూరం చేస్తున్నారని విమర్శించారు. దీనిపై ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో స్థానిక ప్రజా ప్రతినిధులు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి, రైతుల పశువుల పాకలకు గోకులాలకు ఉచిత కరెంటు ఇచ్చే విధంగా కృషి చేయాలని స్టాలిన్ అధికారులను కోరారు.

వీఆర్ఏల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

విశాలాంధ్ర - సీతానగరం : విఆర్ఏల సమస్యలను వెంటనే పరిష్కరించాలని మండల రెవెన్యూ కార్యాలయం వద్ద గురువారం మం డల గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం డివి జన్ అధ్యక్షుడు కెన్నెం రాజేంద్ర ప్రసాద్ ఆధ్వ ర్యంలో ధర్నా చేశారు. ఈ సందర్భంగా వి ఆర్ ఏలు మాట్లాడుతూ ప్రధాన సమస్యలైన పే స్కేలు అమలు, నామినీలను వి.ఆర్.ఏ.లుగా నియమించాలని, అర్హులకు ప్రమోషన్స్, కారుణ్య నియామకాలు వంటి సమస్యలు నేటికి పరిష్కారం కాలేదు. వీటిని పరిష్కరించాలని మన సంఘం ఎ.పి. గ్రామ రెవెన్యూ సహా యకుల సంఘం రాష్ట్ర కమిటి నిర్ణయం మేరకు ధర్నా చేస్తున్నామని అన్నారు. దీనిలో భాగంగా సెప్టెంబర్ 18,19 రెవెన్యూ, 20 ఆర్ డి ఓ, 22వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయాల వద్ద ధర్నా చేస్తామని అన్నారు. అలాగే గత ప్రభుత్వంలో మా పై పెట్టిన కేసులు వాయి దాలు 25వ తేదీన ఉండడం వలన చలో విజయవాడ తేదీ నిర్ణయించలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ దుర్గా ప్రసాద్, అన్ని గ్రామాల విఆర్ఏలు పాల్గొన్నారు.

అధిక ధరలకు మద్యం విక్రయాలు : మాజీ ఎంపీ భరత్



విశాలాంధ్ర - రాజమండ్రి సిటీ: మద్యం పాలసీ గురించి గొప్పలు చెప్పుకునే కూటమి ప్రభుత్వంలో ఎమ్మార్పీ ధరల కంటే పెంచి మద్యం విక్ర యాలు చేయడం దారుణమని మాజీ ఎంపీ, వైస్సార్ సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మార్గాని భరత్ రామ్ విమర్శించారు. ఈవిషయంలో జనం నుంచి వస్తున్న ప్రశ్నలకు ఏం సమా ధానం చెబుతారని ఆయన ప్రశ్నించారు. ఈమే రకు గురువారం ఆయన ఒక ప్రకటన విడు దల చేస్తూ, సెప్టెంబరు 12 శుక్రవారం నుంచి ఎంఆర్పీ ధరల కంటే రూ 10 పెంచి అమ్మడం మొదలు పెట్టినట్లు జనం వాపోతున్నారని పేర్కొన్నారు. మరి చంద్రబాబు ప్రభుత్వం ఏమి చేస్తున్నట్టని ఆయన నిలదీశారు. ఇప్పటికే ఒక సమయం సందర్భం లేకుండా యథేచ్ఛగా మద్యం అమ్మకాలు సాగిస్తున్నారని, మద్యం షాపులలోనే కాకుండా చుట్టూ పక్కల మందు బాబులు తప్పతాగి ఇష్టం వచ్చి నట్లు వ్యవహరిస్తున్నా ఏమాత్రం చర్యలు లేవని విమ ర్శించారు. తప్పతాగిన యువ కులు సృష్టించిన భీభత్సానికి జనం కూడా విస్తు పోయార న్నారు. చారిత్రాత్మక రాజమ హేంద్రవరంలో కూటమి మంచి పాలన అంటే ఇదేనా అని భరత్ ప్రశ్నించారు. ఇది వైఫల్యం కాదా అని పేర్కొన్నారు. వైసిపి హయాంలో రాత్రి8 గంటలు దాటితే మద్యం షాపులు మూతపడేవని, ఇప్పుడు ఎప్పుడు పడితే అప్పుడు అమ్మేస్తున్నారని, దీంతో మందుబా బులు కూడా ఎక్కడ బడితే అక్కడ తాగుతున్నా రని భరత్ పేర్కొన్నారు. ఈవిషయమై మీడియా ప్రతి నిధులే పోలీసుల దగ్గర ప్రస్తావించారని ఆయన గుర్తుచేశారు. బెల్ట్ షాపులు ఇబ్బడి ముబ్బడిగా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.

బీమా రంగంలో సెప్టెంబర్ 22 చారిత్రాత్మక రోజు

- జీఎస్టీ పై జీవిత బీమా సంస్థ ఏజెంట్లుకు అవగాహన
- ఎల్ఐసి సీనియర్ డివిజనల్ మేనేజర్ సత్యనారాయణ సాహు

విశాలాంధ్ర - రాజానగరం : భారత జీవిత బీమా సంస్థ (ఎల్ఐసి)లో సెప్టెంబర్ 22వ తేదీ ఒక చరిత్రాత్మకంగా నిలుస్తుందనీ రాజమహేంద్ర వరం డివిజన్ ఎల్ఐసి సీనియర్ డివిజనల్ మేనేజర్ సత్య నారాయణ సాహు అన్నారు. జిల్లా కేంద్రమైన రాజమహేంద్ర వరంలోని ఎల్ఐసి రూరల్ శాఖ నందు డెవ లప్మెంట్ ఆఫీసర్ వై. కాళి వరప్రసాద్ ఆధ్వ ర్యంలో భీమ ఏజెంట్లకు జిఎస్టి పై బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సుకు ముఖ్యఅతిథిగా విచ్చే సిన ఎస్డిఎం సత్యనారా యణ సాహు మాట్లా డుతూ ప్రజల అభీష్టం మేరకు భారత భీమా సంస్థ సెప్టెంబర్ 22వ తేదీ నుండి నూతనంగా చేసే పాలసీలపై జిఎస్టి తొలగిస్తుందన్నారు. దీంతో తమ ఖాతాదారులకు ప్రీమియంపై అద నపు భారం తగ్గుతుందని చెప్పారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన క్లైమ్ ఎంక్వైరీ అధికారి అనం దాసు శేషయ్య మాట్లాడుతూ జిఎస్టి తొలగింపు భీమా సంస్థ ఖాతాదారులకు శుభపరిణామమని చెప్పారు. మరో అతిథిగా హాజరైన రూరల్ శాఖ మేనేజర్ ఎస్.రఘుకుమార్, ఏబిఎం బి.అబ్రహం చక్ర వర్తి మాట్లాడుతూ వివిధ పాలసీలపై సంస్థ అం దిస్తున్న అవశ్యకతను వివరించారు. సదస్సు నిర్వాహకులు, డెవలప్మెంట్ ఆఫీసర్ వై.కాళీ వర ప్రసాద్ మాట్లాడుతూ భీమా రంగంలో ఖాతా దారుల పదకొండు ఏళ్ళ కల సాకారం అవుతుం దని హర్షం వ్యక్తం చేశారు. అనం తరం పలువురిని సత్కరించారు. ఈ కార్యక్ర మంలో సంస్థ ప్రతినిధులు, ఏజెంట్లు పాల్గొన్నారు.

కష్టపడి కాదు ఇష్టపడి చదవాలి

విశాలాంధ్ర - రాజా నగరం : తరగతి గదుల్లో ఉపాధ్యాయులు బోధించే పాఠాలను విద్యార్థులు కష్ట పడి కాకుండా ఇష్టపడి చద వాలని హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆంధ్ర తెలంగాణ మహిళా కమిషన్ చైర్ పర్సన్ ఖండవల్లి లక్ష్మీ అన్నారు. రాజానగరం మండలం మల్లంపూడి గ్రామం లో సాంఘిక బిసి జ్యోతిరావు పూలే బాలుర వసతి గృహాన్ని సందర్శించిన ఆమె తొలుత వసతి గృహ ప్రాంగణాన్ని పరిశీ లించారు. దీనిలో భాగంగా పదో తరగతి, ఏడో తరగతి లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అంద జేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏపీ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాల పట్ల సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్,మంత్రి లోకేష్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

స్కూల్లో లింఫాటిక్ ఫైలేరియాసిస్ నిర్మూలన కార్యక్రమం

విశాలాంధ్ర - గోకవరం : మండలం లో గోకవరం - 1సచివాలయంలోని రాజా ప్రైవేట్ స్కూల్ లో డా. అనురాధ మోతి సెంట్రల్ డైరెక్టర్,డా. వెంకటేశ్వ రావు డి. ఎమ్. అండ్ హెచ్. ఏ. జ్ఞానశ్రీ డి. ఎమ్. ఓ వారి ఆదేశానుసారం వారి ఆధ్వర్యంలో "లింఫాటిక్ ఫైలేరియా " నిర్మూలనలో భాగంగా విద్యార్థినీ విద్యార్థులకు వైద్యపరీక్షలు జి. కొత్తపల్లి పి. హెచ్.సి వైద్యాధికారులు డా. తిరన్, డా. నిఖిత, సమక్షంలో నిర్వహించారు. దీనిలో 142 మందికి ఫైలేరియా టెస్టులు చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ఏ. ఎమ్. ఓ పి. శ్రీనివాస్, సబ్ యూనిట్ ఆఫీసర్ %/%. శ్రీహరి, హెచ్. వి. రాజేశ్వరి, ఎల్. టి.బి. ఝాన్సీ లక్ష్మీ, ఎమ్.ఎల్. హెచ్.పిలు, ఏ.ఎన్.ఎమ్లు హెల్త్ అసిస్టెంట్, ఆశాలు లు పాల్గొన్నారు.

పోలీసుల బందోబస్తుతో రహదారి నిర్మాణం

విశాలాంధ్ర - సీతానగరం: మండల ప్రధాన రహదారి నిర్మాణం పనులను తిరిగి ప్రారంభించారు. సీతానగరం, రాజ మహేంద్రవరం 18.2 కిమీ ప్రధాన రహదారి నిర్మాణం గత రెండు సంవ త్సరాలుగా రఘుదేవపురం హర్షవర్ధన్ పాఠశాల నుంచి నిలిచిపోయిన సంగతి అందరికీ తెలిసిందే. అయితే ఈ రోడ్డు నిర్మాణం నిలిపివేయాలని రఘు దేవపురం గ్రామ పరిధిలో కొంత మంది కోర్టును ఆశ్ర యించారు. దీనితో అనేక అవాంతరాలతో ఈ రోడ్డు నిర్మాణం అనేక వాయిదాల పడుతూ వస్తుంది. ఎట్టకేలకు ఈ రోడ్డును ఎట్టి పరిస్థితు ల్లోని పూర్తి చేయాలని ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ సంక ల్పించడంతో పనులు తిరిగి ప్రారంభం అయ్యాయి. అయితే ఈ రోడ్డు నిర్మాణం 65 అడుగులు మేరా జరగడం లేదు అని ప్రతిపక్ష నాయకులు, కొంత మంది గ్రామస్తులు పనులు నిలిపివే యాలని ఆందోళన చేశారు. దీనితో గుత్తే దారుడు రోడ్డు నిర్మాణం అవాంతరాలు లేకుండా జరిగేం దుకు పోలీసు బందోబస్తు కావాలి అని కోరడంతో పోలీసులు పహారాలో రోడ్డు నిర్మాణం జరుగుతుంది.

స్వస్త్ నారి - స్వశక్తి పరివార్ అభియాన్ వైద్య శిబిరం

విశాలాంధ్ర - కోరుకొండ : కోరుకొండ మండలం కోరుకొండ గ్రామంలో కోరుకొండ పిహెచ్ సి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వస్త్ నారి - స్వశక్తి పరివార్ అభియాన్ ప్రత్యేక వైద్య శిబిరంలో ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ కర్రీ లక్ష్మి సరోజ వీర గణేష్ , పంచాయతీ కార్యదర్శి రమేష్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ మహిళల ఆరోగ్యమే కుటుంబానికి బలం, సమాజాభివృద్ధికి పునాది అని అన్నారు. ప్రధాని నరేంద్రమోదీ ఆలోచనలతో ఈ కార్యక్రమం రూపు దిద్దుకుందని, కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు కుటుంబ సంక్షేమ శాఖ ద్వారా సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు ప్రత్యేక ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తున్నాయని తెలిపారు. ఈరోజు కోరుకొండ గ్రామంలోమహిళలకు ఉచితంగా రక్తం, షుగర్, బీపీ, క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్ తదితర పరీక్షలు నిర్వహించామని, చిన్నచిన్న సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే టెస్టులు చేయించుకోవాలని, పేద ప్రజల కోసం ప్రభుత్వం కోరుకొండ పీహెచ్సీ సెంటర్ లలో సేవలు అందుబాటులో ఉంచిందని చెప్పారు. రక్తహీనత, గుండెజబ్బులు, గర్భాశయ క్యాన్సర్, నోటి క్యాన్సర్ వంటి వ్యాధులపై ప్రత్యేక పరీక్షలు చేసి, అవస రమైన వారికి చికిత్స, రిఫరల్ సేవలు అందిస్తామని తెలి పారు. మహిళా శక్తి బలపడితే కుటుంబం, సమాజం అభి వృద్ధి చెందుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది గ్రామ సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు

పనుల నిర్వహణపై సీఈఓ సంతృప్తి వ్యక్తం

విశాలాంధ్ర - పెదపూడి : సంపద కేంద్ర నిర్వహణ, తడి పొడి చెత్త సేకరణ పరిశీలించి ముఖ్య కార్యనిర్వహణ అధికారి లక్ష్మణరావు సంతృప్తి వ్యక్తం చేశారు. గురువారం మండలంలోని రామేశ్వరం ఎస్సీ పేటలో లక్ష్మణ రావు స్వయంగా పర్యటించి పారిశుధ్యం పై అవగాహన కల్పించారు. ఎన్ఆర్ఈజీఎస్ బ్యూపిసి షెడ్డు నిర్వహణ తీరుపై పై ఇంఛార్జ్ ఎంపీడీవో మేడపాటి సత్యనారాయణరెడ్డి, పంచాయతీ కార్యదర్శి ప్రసన్నాంజనేయను సీఈఓ అభినందించారు. 73 శాతం ఐవిఆర్ఎస్ కాల్స్ పర్సంటేజ్ తెచ్చుకున్న సందర్భంగా అభినందించి అన్ని పంచాయతీ కార్యదర్శులు నూటికి నూరు శాతం ఐవిఆర్ఎస్ కాల్స్ సాధించాలని సూచించారు. పారిశుధ్య సిబ్బందికి కొబ్బరి నూనె, సబ్బులు, టవల్స్ సీఈఓ లక్ష్మణరావు, ఇన్చార్జ్ ఎంపీడీవో రెడ్డి అందజేశారు.

మెడికల్ కాలేజీలకు పీపీపీ విధానం రద్దు చేయాలి

- ఫీజు రియంబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలి
- పీడీఎస్‌యు విజృంభణ డిమాండ్

విశాలాంధ్ర - సామర్లకోట : ఆంధ్రప్రదేశ్లో మెడికల్ కాలేజీలు పీపీపీ విధానాన్ని రద్దు చేయాలని, అలాగే పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ గురువారం కాకినాడ జిల్లా సామర్లకోట గాంధీ బొమ్మ సెంటర్లో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (విజృంభణ)ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పిడిఎస్యు (వి) రాష్ట్ర కార్యదర్శి కడితి సతీష్ మాట్లాడుతూ రాష్ట్రంలో 17 మెడికల్ కాలేజీలను పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్షిప్ (పీపీపీ)విధానంలో ప్రైవేట్ వారికి అప్పచెప్పడాన్ని పిడిఎస్యు విజృంభణ తీవ్రంగా ఖండిస్తుందని ఆయన తెలిపారు. ఈ కాలేజీలు ప్రభుత్వ రంగంలో ఉంటే 2400 మెడికల్ సీట్లు ఎస్సీ, ఎస్టీ బీసీలకు రిజర్వేషన్ ప్రాతిపదికన కన్వీనర్ కోటాలో సీట్లు వస్తాయని ఆయన తెలిపారు. ఇప్పుడున్న ప్రభుత్వం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఈ విధానానికి వ్యతిరేకంగా మాట్లాడి ఇప్పుడు అమలు చేయడం దారుణమని అలాగే రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినులు భారీగా పాల్గొన్నారు.

21న రాష్ట్ర స్థాయి బాడీ బిల్డింగ్ పోటీలు

విశాలాంధ్ర - రాజోలు : ఈనెల 21 ఆదివారంలో న్యూ ఆంధ్రా బాడీ బిల్డింగ్ అసోసియేషన్ సెక్రటరీ ఖాసిం ఆధ్వర్యంలో మిస్టర్ ఆంధ్రా బాడీ బిల్డింగ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర ఉపాధ్యక్షులు సూరంపూడి త్రిమూర్తులు, జిల్లా సెక్రటరీ కట్టా శ్రీనివాస్ రావు తెలిపారు. ఆసక్తి కలవారు 9553278595, 9490081922 నెంబర్ల సంప్రదించాలని తెలిపారు. బాడీ బిల్డర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక న్యూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా బాడీ బిల్డర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక గురు వారం పొదలాడ రియల్ జిమ్ వద్ద జరిగింది. అధ్యక్షునిగా సూరంపూడి రామ కృష్ణ, ఉపాధ్యక్షుడుగా వల్లూరి విజయ్ కుమార్, కార్యదర్శిగా కట్టా శ్రీనివాస్ రావు, జాయింట్ సెక్రటరీగా సూరంపూడి త్రిమూర్తులు, కోశాధికారిగా యాళ్ల జీవన్ ప్రభాకర్, సభ్యులుగా కాండ్రేగుల రామ కృష్ణ, వాసం శెట్టి వెంకట కుమార్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గాన్ని తెన్నేటి కిషోర్, బాబి అభినందించారు.

జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి వర్గ ప్రత్యేక ఆహ్వానితులుగా డాక్టర్ చల్లా



విశాలాంధ్ర - మండపేట : పట్టణానికి చెందిన ప్రముఖ హోమియో వైద్యులు, ప్రజా సైన్స్ ప్రచార కులు, సామాజిక కార్యకర్త డాక్టర్ చల్లా రవికుమార్‌ను జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి వర్గం ప్రత్యేక ఆహ్వా నితులుగా నియమించింది. మూఢనమ్మకాలకు వ్యతిరే కంగా, పర్యావరణ, ప్రజాసైన్స్ కార్యక్రమాలలో గత మూడు దశాబ్దాలుగా విశిష్టమైన సేవలు అందిస్తున్న డాక్టర్ రవికుమార్‌ను ఈ పదవి వరించింది. ఈ సందర్భంగా డాక్టర్ రవికు మార్‌ని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర పర్యావరణ కమిటీ కన్వీనర్ కేవివి సత్యనారా యణ, కో కన్వీనర్ చిలుకూరి శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పివివి వరప్రసాద్, జి ఈశ్వరరావు, జిల్లా విద్యా విభాగ కన్వీనర్ పడాల రామ చంద్రారెడ్డి, మండల అధ్యక్షుడు గొడవర్తి సుధాకర్, అభ్యుదయ రచయితల సంఘం జిల్లా అధ్యక్షులు గండి స్వామి ప్రసాద్ తదితరులు డాక్టర్ చల్లాను అభినందించారు.

పీ4 పథకంపై సిబ్బందికి అవగాహన అవసరం

-ఆర్డీఓ శ్రీరమణి

విశాలాంధ్ర - పెద్దాపురం : ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీ4 పథకంపై ప్రతీ సిబ్బందికి అవగాహన ఎంతో అవసరమని పెద్దాపురం ఆర్డీఓ కె శ్రీరమణి అన్నారు. స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో గురువారం గ్రామ సచివాలయ సిబ్బంది పీ4 పథకంపై ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ శ్రీరమణి మాట్లాడుతూ పేదరిక నిర్మూలనే ధ్యేయంగా ప్రభుత్వం పీ4 పథకాన్ని అమలులోకి తీసుకు వచ్చిందన్నారు. నిరుపేద కుటుంబాలను గుర్తిం చి వారికి కావాల్సిన ప్రతీ అవసరం తీర్చే విధంగా ప్రభుత్వం పీ4 రూపకల్పన చేపట్టిం దన్నారు. దానికనుగుణంగా సచివాలయ సిబ్బంది పథకం దిశానిర్దే శాలపై పూర్తి అవగాహన ఉండాలన్నారు. సచివాలయ పరిధిలో ఉన్న వారిని గుర్తిం చి వారికి ఏఏ సమస్యలు ఉన్నాయో తెలుసుకుని, వారి అవసరాలను తీర్చడమే పథ కం ముఖ్య లక్ష్యమన్నారు. దీనిపై సిబ్బంది అవ గాహన పెం పొందించుకోవాలని ఆర్డీఓ శ్రీరమణి అన్నారు. అనంతరం పలు అంశాలపై సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఓ మాధవరావు, డీటీ భాను కుమార్, సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వీఆర్ఏల సమస్యలు సత్వరమే పరిష్కరించాలి

-పరిష్కరించకుంటే ఆందోళనకు సిద్ధం

-వీఆర్ఏల సంఘం జిల్లా నాయకులు సురేష్, బాబాజీ

విశాలాంధ్ర - పెద్దాపురం : గ్రామ రెవెన్యూ సహాయ అధికారులు (వీఆర్ఏ)ల సమస్యలను కూటమి ప్రభుత్వం సత్వరమే పరిష్కరించాలని లేని పక్షంలో శాంతియుత ధర్నాను మరింత ఆందోళన చేపడతామని వీఆర్ఏల సంఘం జిల్లా నాయకులు నిడమర్తి సురేష్, గెద్దం బాబాజీ అన్నారు. రాష్ట్ర యూనియన్ పిలుపులో భాగంగా గురువారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద పెద్దాపురం వీఆర్ఏ సంఘం నాయకులు దువ్వాపు వీరబాబు, సుందరపల్లి రామలింగేశ్వరరావు, చింతపల్లి సాయి భువన్, నూకతట్టు వెంకటరమణల ఆధ్వ ర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా నాయకులు సురేష్, బాబాజీ మాట్లాడుతూ వీఆర్ఏలకు పే స్కేల్ అమలు చేయాలని. అర్హులైన వీఆర్ఏలకు వీఆర్ఓ, అటెండర్, వాచ్మెన్, డ్రైవర్లుగా పదోన్నతి కల్పిం చాలన్నారు. నామినీ వీఆర్ఏలను క్రమబద్ధీ కరించాలని డిమాండ్ చేస్తూ జిల్లా వ్యాప్తంగా శాంతియుత ధర్నాలు చేపట్టామన్నారు. రెండు రోజుల పాటు ఆయా మండల స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద 20వ తేదీన పెద్దాపురం ఆర్డీఓ కార్యాలయం, 21వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద శాంతియుద్ధ ధర్నా కార్యక్ర మం చేపడుతున్నారు. వీఆర్ఏలు ప్రతీ ఒక్కరూ ఈ ధర్నా కార్యక్రమాలకు హాజరై విజయవంతం చెయ్యాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గంపల వీరబాబు, గొర్ల సత్యవేణి, షేక్ బీబీ, ఆయా గ్రామాల వీఆర్ఏలు పాల్గొన్నారు.

వృత్తి పన్ను చట్టంపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర - అమలాపురం : వ్యాపారస్తులు వార్షిక టర్నోవర్ ఆధారంగా వృత్తి పన్ను చెల్లించాలని రాజమహేంద్రవరం డివిజన్ జాయింట్ కమీషనర్ ఉత్తర్వుల మేరకు, అమలాపురం ఏటీసీడీ ఫుడ్ కోర్టులో వృత్తి పన్ను చట్టంపై వ్యాపారస్తులకు మరియు టాక్స్ కన్స ల్టెంట్లకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని అసిస్టెంట్ కమీషనర్ అమలాపురం జీఎస్టీ భక్తవత్సలరావు, శ్రీనివాస రెడ్డి, జీవీఎస్ఎస్ ప్రసాదు, ఆఫీసు సిబ్బంది ఈ సమా వేశం నిర్వహించారు. సదస్సులో అసి స్టెంట్ కమీషనర్ జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ, వార్షిక టర్నోవర్ రూ.10 లక్షలు ఉన్న వ్యాపా రస్తులు తమ టర్నోవర్ ఆధారంగా వృత్తి పన్ను చెల్లిం చాలని సూచించారు. స్థానిక వ్యాపార స్తులు, టాక్స్ కన్సల్టెంట్లు అడిగిన సందేహాలకు వారు సమాధానాలు ఇచ్చి, నివృత్తి చేశారు. ఈ సమావేశంలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కల్వకొలను తాతాజీ, బొణం సత్తిబాబు, ఛాం బర్ గౌరవ సలహాదారు కంచపల్లి అబ్బులు, జిల్లా టాక్స్ కన్సల్టెంట్ అధ్యక్షులు పి వెంకటేశ్వర రావు, అమలాపురం టాక్స్ కన్సల్టెంట్ సెక్రటరీ కె శివకుమార్ పాల్గొన్నారు.

ప్రమాదకరంగా ఎంపీడీవో కార్యాలయ భవనం

విశాలాంధ్ర - రాజోలు : రాజోలు ఎంపీడీవో కార్యాలయ భవనం పైకప్పు పెచ్చు లు ఊడి పడుతూ ప్రమాద కరంగా మారింది. గురు వారం కార్యాలయం హాలులో పైకప్పు పెచ్చులు ఊడి పడ్డాయి. ఆ సమయంలో ఎవరూ లేక పోవడంతో పెనుప్రమాదం తప్పిందని సిబ్బంది తెలిపారు. గతంలోనూ ఇలాంటి ఘటనలు జరిగినా అధికారులు స్పందించడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. శిథిలావస్థకు చేరిన ఈ భవనం స్థానంలో కొత్త భవనం నిర్మించాలని వారు కోరుతున్నారు.

రైతులు ఎరువుల వినియోగాన్ని తగ్గించాలి

విశాలాంధ్ర - మామిడికుదురు : నగరం పిఏసిఎస్ కార్యాలయాన్ని గురువారం జిల్లా వ్యవసాయ శాఖాధికారి ఓలేటి బోసు బాబు సందర్శించి యూరియా అమ్మకాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ ఈలి శ్రీనివాస్‌కు అభినందనలు తెలియజేశారు. యూరియా కొనుగోలు కోసం వచ్చిన రైతులతో మాట్లాడి ఎరువుల వినియోగాన్ని తగ్గించుకొనే విధంగా వ్యవసాయ శాఖ సిబ్బంది సూచనల మేరకు ఎరువులు వాడాలని కోరారు. సొసైటీ చైర్మన్ శ్రీనివాస్ మాట్లాడుతూ..సొసైటీలో రైతుల అవసరాలకు యూరియా అందుబాటులో ఉండే విధంగా స్టాక్ మెయింటేన్ చేయాలని, యూరియా కొరత సమస్య రాకుండా చూడాలని ఆయన్ని కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మట్టా సత్తిబాబు, ప్రకృతి వ్యవసాయం జిల్లా ప్రాజెక్టు మేనేజర్ కొత్తపల్లి శ్రీనివాస్, మండల వ్యవసాయ శాఖాధికారి సందీప్ వివి సత్యనారాయణ, రైతులు, సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

వీఆర్ఏల ధర్నా, రిలే దీక్షలు

విశాలాంధ్ర - కాట్రేనికోన : రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కాట్రేనికోన మండల గ్రామ రెవెన్యూ సహాయకులు విధులు బహిష్కరించి ఎమ్మార్వో కార్యాలయం ఎదుట గురువారం ధర్నా చేసి రిలే దీక్షలు చేశారు. వీఆర్ఏలకు పే స్కేల్ వర్తింప చేయాలని, అర్హత కలిగిన వీఆర్ఏలను వీఆర్వోలుగా ప్రమోషన్లు ఇవ్వాలని, నామినీలుగా పనిచేస్తున్న వీఆర్ఏలను వీఆర్వోలుగా నియమించాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు విఆర్ఏలకు వర్తింపజేయాలని వారు కోరుతున్నారు. సమస్యలతో కూడిన మెమొరండాన్ని తాసిల్దార్ సుబ్బలక్ష్మికి వీఆర్ఏలు అందజేశారు. 19,20,22 తేదీల్లోనూ ధర్నాలు, రిలే దీక్షలు చేపడతామని నాయకులు తెలిపారు. మండల వీఆర్ఏ సంఘం నాయకులు పలివెల కోటేశ్వర రావు, కాండ్రేగుల రాజు, సుబ్బారావు పాల్గొన్నారు.

జిల్లాలో మిగిలి పోయిన జనరల్ కేటగిరి బార్లు కేటాయింపు

విశాలాంధ్ర - కాకినాడ : జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి, కాకినాడ, కాకినాడ జిల్లా 2025-2028 సంవత్సరమునకు కాకినాడ జిల్లాలో మిగిలి పోయిన జనరల్ కేటగిరి 11 బార్లు, రిజర్వుడ్ కేటగిరి (గీతకులాలు, శెట్టిబలిజ) 1 బార్లకు, జనరల్ కేటగిరిలో కాకినాడ మునిసిపల్ కార్పొరేషన్‌లో 3బార్లకు, రిజర్వుడ్ కేటగిరిలో గొల్లప్రోలు నగరపంచాయతీ 1బార్‌కు మాత్రమే దరఖాస్తు దాఖలు చేసికొన్నారు. గురువారం కాకినాడ జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో కాకినాడ జిల్లా రెవెన్యూ అధికారి సమక్షంలో 4 బార్లకు సంబంధించి లాటరీపద్ధతిలో డ్రా తీసి, డ్రాలో గెలుపొందిన దరఖాస్తు దారులకు బార్లను మంజూరు చేశారు. 4 బార్లకు లైజెన్సులు మంజూరు చేశారు.

అర్బన్ హెల్త్ సెంటర్లో స్క్రీనింగ్ పరీక్షలు

విశాలాంధ్ర - సామర్లకోట : సామర్లకోట గాంధీనగర్ అర్బన్ హెల్త్ సెంటర్లో ప్రత్యేక ఆరోగ్య శిబిరం నిర్వహించి 18 నుండి 30 సంవత్సరాల వయసు గల పలువురు మహిళలకు స్క్రీనింగ్ టెస్టులు నిర్వహించారు. వ్యాధులు పై అవగాహన కల్పించి ఏవైనా ఇబ్బందులు ఉంటే తెలియజేయాలని సూచించారు. "స్వస్థ్ నారీ-సశక్త్ పరివార్ అభియాన్"లో భాగంగా గురువారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ శ్రీవిద్య, డాక్టర్ పూజ (ఎమర్జెన్సీ మెడిసిన్), డాక్టర్. అశ్విని (డెంటల్ సర్జన్), డాక్టర్. కెవిపిఆర్ ప్రభ (యూపీహెచ్సి గాంధీనగర్), డాక్టర్ రమశ్రీ దుర్గ (యూపీహెచ్సి అమ్మణమ్మ) స్టాఫ్ నర్సులు స్వరాజ్యలక్ష్మి, దుర్గాదేవి, ల్యాబ్ టెక్నీషియన్స్ యశోదా దేవి, మూర్తి, ఫార్మసిస్ట్ రమణి, హెల్త్ అసిస్టెంట్లు మహారాజ్, అడప ప్రసాద్ ఐసిడిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా చెల్లుబోయిన శ్రీను పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర - అమలాపురం : అమలాపురం పట్టణం సూర్య నగర్‌కి చెందిన వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి. మండపేట మమ్మిడివరం నియోజకవర్గ వైసిపి పార్టీ పరిశీలకులు చెల్లు బోయిన శ్రీనివాసరావు పుట్టినరోజు వేడుకలు ఆయన స్వగృహం వద్ద గురు వారం ఘనంగా నిర్వహించారు. బర్త్ డే కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన పార్టీ నాయకులు కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపిన వారిలో అంబేద్కర్ కోన సీమ జిల్లా వైఎస్సార్సీపీ పార్టీ అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి నియోజకవర్గాల కో ఆర్డినేటర్లు పినిపే శ్రీకాంత్, పిల్లి సూర్యప్రకాష్, గొల్లపల్లి సూర్యారావు, గన్నవరపు శ్రీనివాసరావు, పొన్నాడ సతీష్ కుమార్, గొల్లపల్లి డేవిడ్ రాజు, మున్సిపల్ చైర్మన్ రెడ్డి సత్య నాగేంద్రమణి, సత్యనారాయణ, కౌన్సిలర్లు దొమ్మేటి రాము, మట్టపర్తి నాగేంద్ర, దొంగ చిన్ని, గోవ్వాల రాజేష్, వైసిపి పార్టీ మండల అధ్యక్షులు, మున్సిపల్ కౌన్సిలర్లు, వైసిపి పార్టీ యువజన విభాగం అధ్యక్షులు ఈతకోట శ్రవణ్, ఉంద్రు వెంకటేష్, ఉండు బాబ్జి, పలువురు నాయకులు, అభిమానులు రక్తదాన శిబిరం నిర్వహించారు. గోసాలలో ఆవులకు పశుగ్రాసం, ప్రభుత్వ హాస్పిటల్లో రోగులకు పళ్ళు బ్రెడ్స్ అందజేశారు.

కొంగోడులో ఇండి గ్యాప్ పొలంబడి

విశాలాంధ్ర - కరప : కరప మండలం కొంగోడు గ్రామంలో ఇండి గ్యాఫ్ పొలంబడి కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి ఐసత్య ఆధ్వర్యంలో నిర్వహించగా రైతులు పాల్గొ న్నారు. ఇండి గ్యాప్ పొలంబడి ద్వారా రైతుకు అవగాహన కల్పించమన్నారు. యూరియా, డిఏపి, వాడకానికి బదులు నానో యూరియా, నానో డిఏపి, వాడుకోవడం వల్ల రైతులకు పెట్టుబడి తగ్గి పర్యావరణాన్ని పరిరక్షించుకో వచ్చని ఐ సత్య తెలిపారు. జీవన ఎరువుల వినియోగం పెంచుకోవాలని తద్వారా నాణ్యమైన ఆహారాలు ఉత్పత్తి చేస్తే భవిష్యత్తు తరాలకు అందించా లన్నారు. అనంతరం నడకుదురు సబ్ డివిజన్లో కే బాబురావు ఆధ్వర్యంలో హైస్కూల్ పిల్లలతో వ్యవ సాయంలో జీవన ఎరువుల పాత్ర ప్రకృతి వ్యవ సాయం వంటి అంశాలపై అందించారన్నారు. సతీష్, శ్రీకాంత్, శ్రీరాములు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి పంచాయతీ భవనాలు అవసరం

-ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు

విశాలాంధ్ర - కాట్రేనికోన : గ్రామ పరిపాలన సజావుగా సాగి స్థానికంగా అభివృద్ధి పనులు చేసుకునేందుకు ప్రజలకు సౌకర్యంగా ఉండే గ్రామ పంచాయతీ భవనాలు అవసరం ఎంతైనా ఉందని ప్రభుత్వవిప్, ముమ్మిడివరం శాసన సభ్యులు దాట్ల సుబ్బరాజు(బుచ్చిబాబు) అన్నారు. ఉపాధి హామీ పథకం నిధులు రు.35 లక్షలతో నూతనంగా నిర్మించిన కాట్రేనికోన సచివాలయం (1) రెండం తస్తుల భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో నివసించే ప్రజలకు పంచాయతీలే అభివృద్ధిపథంలో నడిపిస్తాయని అన్నారు. పల్లెల్లో పంచాయతీలే పట్టుకొమ్మలన్నారు. పంచాయతీ భవనాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్ది గ్రామ ప్రజలకు అందుబాటులోకి తెచ్చిన స్థానిక సర్పంచ్ గంటి వెంకట సుధాకర్‌ను ఎమ్మెల్యే దాట్ల ప్రత్యేకంగా అభినందించారు. ప్రజలకు ఎంతగానో ఉపయోగపడే పంచాయతీ భవనం సర్పంచ్ సేవలను అభివృద్ధిని గుర్తు చేస్తూ చిరస్థాయిగా నిలుస్తుందని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి నాగిడి నాగేశ్వరరావు, బీసీ నాయకులు సంసాని నాగేశ్వర రావు, మండల వైసీపీ కన్వీనర్ నల్లా నరసింహ మూర్తి, గ్రామ ఉపసర్పంచ్ కముజు మల్లేశ్వరరావు, మండల వైస్ ఎంపీపీ సానబోయిన నాగేశ్వరరావు, ఎంపీడీవో ఎస్ వెంకటాచలం, మండల ఇంజినీరింగ్ అధికారి మన్నే నరహరి, పంచాయతీ కార్యదర్శి జెవివి సత్యనారాయణ, టీడీపీ మండల అధ్యక్షులు చెల్లి సురేష్, మండల నీటి సంఘం అధ్యక్షులు ఆకాశం శ్రీనివాస్, నాయ కులు దాట్ల పవన్, విత్తనాల నాగ శ్రీనివాసరావు, వాసంశెట్టి రాజేశ్వరరావు, ఎంపిటిసి మోకా చంద్రనాగరత్నం, మాజీ సర్పంచ్ ఎస్ఆర్‌కె తాతాజీ బాబు, ఇసుకుపట్ల వేంకటేశ్వరరావు, సొసైటీ అధ్యక్షులు పెసంగి రంగారావు వర్మ, ఎంపిటిసి సంఘాని మునీంద్ర, పంచాయతీ సభ్యులు పిఎస్ ఎన్ రాజు, వాసంశెట్టి శ్రీనివాస్, నల్లా హరికిషోర్, సర్పంచులు చల్లగల అప్పారావు, గుత్తుల సత్యనారాయణ, నాయకులు శీలం సూర్యనారా యణ, కంచుస్తంభం సోని, విత్తనాల వెంకట రమణ, మాదే యోగేశ్వరి, చొల్లంగి వెంకటేశ్వర రావు, ఓగూరు నూతన బాబు, ఇసుక పట్ల రాం బాబు, జంగా శ్రీనివాస రావు, మోకా అప్పాజీ, గిడ్డి రత్నశ్రీ, సుంకర పవిత్ర, జగడం బాలయోగి, వడ్డి శ్యాం ప్రసాద్, నీలం బాలయోగి, కొంకి శంకరుడు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంలో 'రైతే రాజు'

విశాలాంధ్ర - రావులపాలెం : కూటమి ప్రభుత్వంలో రైతు అభ్యున్నతి కోరి "ప్రత్యేక ప్రణాళిక" రూపొందించి రైతు వెతలకు పరిష్కారం దిశగా చంద్రబాబు నాయుడు పని చేస్తున్నారని, కాయల జగన్నాథం కొత్తపేట నియోజకవర్గం రైతు విభాగం అధ్యక్షుడు సర్పంచ్ అన్నారు. కొత్తపేట నియోజక వర్గం రైతు విభాగం సమావేశం గురువారం సాయంత్రం రావులపాలెం టిడిపి పార్టీ క్యాంప్ కార్యాలయంలో తెలుగు రైతు అధ్యక్షుడు కాయల జగన్నాథం అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రైతులకు ప్రభుత్వం ప్రోత్సహకాలు అందజేస్తుందని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని సమావేశం కోరింది. కాయల జగన్నాథం మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ ద్వారా సంవత్సరానికి రైతుకు 20 వేల రూపాయలు కూటమి ప్రభుత్వం అందజేయడం ద్వారా వాగ్దానం నిలబెట్టుకోవడం చేస్తున్న కృషి పట్ల హర్షం వ్యక్తం చేశారు. రైతులకు సమృద్ధిగా యూరియా అందుబాటులో ఉన్న వైసీపీ నేతలు, యూరియా కొరతంటూ అసత్య ప్రచారాలు చేసి ప్రజలను మభ్య పెట్టాలని చూస్తున్నారని దుయ్యబట్టారు. సమావేశంలో. జక్కంశెట్టి వెంకటరమణ, నెక్కంటి వెంకన్న, గుత్తుల శ్రీరాములు, సఖినాల గణపతి, విత్తనాల వెంకటరత్నం, మద్దూరి సత్యనారాయణ, గనిశెట్టి శ్రీరామచంద్ర మూర్తి, మీసాల శ్రీను తదితర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

మోడేకుర్రు గ్రామ వైసీపీ నేతలకు సత్కారం

విశాలాంధ్ర - రావులపాలెం : మోడేకుర్రు గ్రామ వైఎస్ఆర్పి గ్రామ పార్టీ అధ్యక్షులుగా మాగపు చక్రవర్తి, అనుబంధ విభాగాల అధ్యక్షులుగా యువజన విభాగ అధ్యక్షులు పిల్లి గోవిందరాజు, బీసీ సెల్ అధ్యక్షులు చింతపల్లి ఏడుకొండలు (చిన్న), ఎస్సీ సెల్ అధ్యక్షులుగా నూకపెయ్యి శ్రీనివాసరావు, రైతు విభాగం అధ్యక్షులుగా ముంగర సూర్యనారాయణ, సోషల్ మీడియా అధ్యక్షులుగా బండి రవీంద్ర, విద్యార్థి విభాగం అధ్యక్షులుగా గోగి అనిల్, మహిళా విభాగ అధ్యక్షులుగా చోడపనీడి పార్వతి ఎన్నికయ్యారు. గురువారం వారిని రావులపాలెం మండలం గోపాలపురం గ్రామంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్ఆర్పి అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి ఆయన స్వగృహం వద్ద పూలమాలలు వేసి శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దళిత రణభేరిని జయప్రదం చేయండి

విశాలాంధ్ర - పిఠాపురం : ఈనెల 24న విజయవాడలో జరగబోయే దళిత రణభేరిని విజయవంతం చేయాలని బహుజన సమాజ పార్టీ నాయకుడు ఖండవల్లి లోవరాజు కోరారు. ఈ సందర్భంగా లోవరాజు దళితులతో కలిసి స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద గోడ పత్రికను ఆవిష్కరించారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం లోవరాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో దళితులపై అనేక దాడులు జరుగుతున్నాయని త్వరలోనే కూటమి ప్రభుత్వానికి సరైన రీతిలో బుద్ధి చెబుతామని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈనెల 24 జరిగే దళిత రణభేరి సభకు ప్రతి ఒక్కరూ హాజరై దళితుల ఐక్యత చాటి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో యాలింగ్ వెంకటేష్ రావు, పివి రావు, మంగం రవికుమార్, చెక్క బాలరాజు, చింతపల్లి గంగాధరరావు పాల్గొన్నారు.

విద్యుత్ వైరులు తగిలి ఇద్దరికి గాయాలు

విశాలాంధ్ర -గోకవరం : గోకవరం ఆంజనేయ స్వామి వీరభద్రుని గద్దె వద్ద దసరా సందర్భంగా లైట్లు కడుతున్న ఇద్దరు కార్మికులకు విద్యుత్ వైర్లు తగిలి క్షతగాత్రులుగా మారిన సంఘటన గురువారం చోటు చేసుకుంది. హుటాహుటిన వారిని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్య సేవల నిమిత్తం వారిని రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. షాక్ కొట్టిన వారిని పిల్లల విజయ కుమార్ కొత్తపల్లి గ్రామానికి చెందిన వాడిగా సూరాడి వీరబాబు కోరుకొండ గ్రామ వాస్తవ్యులుగా గుర్తించారు.

భీమ్ నగర్‌లో భారీ అన్న సమారాధన

విశాలాంధ్ర - యానాం : యానాం బీమ్ నగర్‌లో గణపతి నవరాత్రులు ఘనంగా ముగిసిన సందర్భంగా శ్రీ సిద్ధి వినాయక ఆలయ సముదాయ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన అన్న సమారాధన కార్యక్రమాన్ని పుదుచ్చేరి ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు ప్రారంభించారు. స్థానిక భీమనగర్ అంబేద్కర్ సర్కిల్ వద్ద సిద్ధి వినా యక ఆలయంలోని ఆయన ప్రత్యేక పూజలు చేశారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర -కొవ్వూరు: మున్సిపల్ కార్మికులందరికీ పి.ఆర్.సి జీతాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్(సిఐటియు) కొవ్వూరు కమిటీ ఆధ్వర్యంలో గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయం నుండి పారిశుద్ధ ఇంజనీరింగ్ కార్మికులు విజయ్ విహార్ సెంటర్ మీదుగా అల్లూరి విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ గౌరవ అధ్యక్షులు ఎం. సుందర్ బాబు అధ్యక్షులు భూపతి రవీంద్ర రావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉద్యోగులు ఉపాధ్యాయులతో పాటు లక్షలాదిమంది ఒప్పంద కార్మికులు 12వ పి ఆర్ సి కోసం ఎదురుచూస్తున్నారని 11వ పి ఆర్ సి గడువు పూర్త యి రెండు సంవత్సరాలు అయినప్పటికీ ఇంత వరకు 12వ పి.ఆర్.సి కమిటీని వేయలేదని ఇప్పటికైనా తెలుగు దేశం కూటమి ప్రభుత్వం 12వ పిఆర్సిని వెంటనే ఏర్పాటు చేయాలని, మున్సిపల్ కార్మికులందరికీ జీతాలు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత జులైలో జరిగిన సమ్మె కాలానికి జీతం చెల్లిస్తావని ప్రభుత్వం హామీ ఇచ్చి నేటికీ జీతం చెల్లించలేదన్నారు, గతంలో 17 రోజుల సమ్మె జరిగిన సంద ర్భంగా నాటి ప్రభుత్వం 10 సంవత్సరాలు సర్వీస్ ఉన్న వారికి రిటైర్మెంట్ చేస్తే 75 వేల రూపాయలు ఆర్థిక సహా యం క్రింద చెల్లిస్తామని, 10 కంటే ఎక్కువ సంవత్సరాలు ఉంటే ఒక్కో ఏడాదికి అదనంగా 2000 ఇస్తామని, దహన సంస్కారాలకు 15000 నుండి 20వేలకు పెంచుతామని, ఎక్స్ గ్రేషియో 5 లక్షల నుండి ఏడు లక్షలకు పెంచుతామని మున్సిపల్ పారిశుద్ధ, ఇంజనీరింగ్ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేస్తామని, పర్మినెంట్ వారికి డిఏ బకా యిలు సరెండర్ లీవ్స్ ఎన్కాష్మెంట్ చేస్తానని వ్రాతపూర్వ కంగా ఇచ్చిన హామీలకు నేటికీ జీవోలు జారీ చేయలేదన్నారు. మునిసిపాలిటీలలో దశాబ్దాల తరబడి పనిచేస్తున్న ఎన్.ఎం.ఆర్, బదిలీ, కోవిడ్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం చెల్లించకుండా వెట్టిచాకిరీ చేయిస్తున్నారు. కేవలం 12000 లేదా 13వేల రూపాయలు చెల్లించి చేతులు దులిపేసుకుంటున్నారని అన్నారు. మునిసిపల్ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించి కార్మికుల కుటుం బాలను ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పూజారి వాసు కారంకి దుర్గాప్రసాద్ చిట్టి బత్తుల రాజశేఖర్ చిట్టి బత్తుల రాజేంద్ర,ఎస్ రాజు, అల్లం వెంకటలక్ష్మి మీసాల వరలక్ష్మి అల్లం వాడే పూర్ణ కారంకి తిరుమల, సాయమ్మ కళ్యాణి వీర్రాజు కార్మికులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన ఎస్పీ

విశాలాంధ్ర - రాజమండ్రి సిటీ : జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ స్థానిక కలెక్టర్ కార్యాలయంలో గురువారం జిల్లా నూతన కలెక్టర్ కీర్తి చేకూరిని మర్యాద పూర్వకంగా కలిసి, పుష్ప గుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ సమర్థ వంతమైన అమలు వంటి అంశాలపై ఇరువురు చర్చించారు.

లాటరీ ప్రక్రియలో ఐదు బార్లు ఎంపిక

కలెక్టర్ చదలవాడ నాగరాణి

విశాలాంధ్ర - భీమవరం : 2025 - 2028 సంవత్సర కాలానికి జనరల్ క్యాటగిరిలో 5 బార్లను కలెక్టర్ చదలవాడ నాగ రాణి గురువారం లాటరీ ప్రక్రియలో ఎంపిక చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గతంలో జనరల్ కేటగిరిలో 28 బార్లకు గెజిట్ నోటిఫికేషన్ జారీ చేయగా 15 బార్లకు సంబంధించిన లాటరీ ప్రక్రియను ఆగస్టు 30న పూర్తి చేసి బార్లను కేటాయించడం జరిగిందని తెలిపారు. మిగిలిన 13 బార్లకు రెండవ విడత గెజిట్ నోటిఫికేషన్ జారీ చేయగా ఐదు బార్లకు సంబంధించి మాత్రమే దరఖాస్తులు అందగా వాటిలో భీమవరం పరిధిలో నాలుగు, నరసాపురం పరిధిలో ఒకటి మొత్తం ఐదు బార్లకు ఒక్కొక్క బారుకు నాలుగు దరఖాస్తులు చొప్పున ఒకే అభ్యర్థి దరఖాస్తు చేసుకోవడంతో వారినే ఏకగ్రీవంగా ప్రకటిస్తూ బార్లను కేటాయించినట్లు కలెక్టర్ తెలిపారు. ఇంకా తాడేపల్లిగూడెంలో నాలుగు, తణుకులో 3, నరసాపురంలో ఒకటి మొత్తం 8 బార్లకు సంబంధించి మరొకసారి రాష్ట్ర ఎక్సైజ్ శాఖ సూచనలతో నోటిఫికేషన్ జారీ చేస్తారని కలెక్టర్ తెలిపారు. కాగా భీమవరం మున్సిపాలిటీలో గజిట్ నెంబర్.1 కు దాసరి సత్యనారాయణ, నెంబర్.2 కు పొన్నమండ రవిబాబు, నెంబర్. 4కు పివివినాగేశ్వరరావు, నెంబర్.5 కు రాధా కట్ట, నరసాపురం మున్సిపాలిటీలో గజిట్ నెంబర్.8 కు ఇలపకుర్తి సూర్య వెంకట ప్రకాష్ బార్లను దక్కించుకున్నారు. కార్యక్రమంలో ఇన్చార్జి జిల్లా ఎక్సైజ్ అండ్ ప్రొహి బిషన్ అధికారి ప్రభు కుమార్, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ లు ప్రసాద్ రెడ్డి, అజయ్ కుమార్, సర్కిల్ ఇన్స్పెక్టర్లు కళ్యాణ్ చక్రవర్తి, బలరామ రాజు, ఎం.శ్రీనివాసరావు, రాంబాబు, మణికంఠ రెడ్డి, స్వరాజ్య లక్ష్మి, పాల్గొన్నారు.

లాటరీ ప్రక్రియతో ఓపెన్ కేటగిరిలో బార్ల కేటాయింపు

జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి

విశాలాంధ్ర - ఏలూరు : 2025 - 28 సంవత్సర కాలానికి ఓపెన్ కేటగిరిలో మద్యం బార్లకు గురువారం స్థానిక కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి లాటరీ తీశారు. ఏలూరు జిల్లాలో నూతన బార్ పాలసీ 2025-28 భాగంగా ప్రభుత్వం వారు మొదటి నోటిఫికేషన్‌లో మిగిలిన (09) ఓపెన్ కేటగిరి బార్లకు ఈనెల3న ఇచ్చిన గెజిట్ నోటిఫికేషన్ ద్వారా వచ్చిన (08) అప్లికేషన్‌లకు 4 లేదా అంతకు పైన వచ్చిన అప్లికేషన్స్ బార్లకు అనగా (02) ఓపెన్ కేటగిరి బార్లు కు కలెక్టర్ లాటరీ ద్వారా బార్లను కేటాయించారు.ఈ లాటరీ ద్వారా ప్రభుత్వం వారికి 59.13 లక్షల ఆదాయం సమకూరింది. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ శ్రీలత, జిల్లా మద్య నిషేధ, అబ్కారి అధికారి ఆవులయ్య, ఎక్సైజ్ సూపరింటెండెంట్ పాండు రంగారావు, అజయ్ కుమార్ సింగ్, ఏలూరు ఎక్సైజ్ సీఐలు బార్లకు దరఖాస్తు చేసిన ఆరుగురు అభ్యర్థులు హాజరయ్యారు.

దొంగలను త్వరగా పట్టుకోండి

విశాలాంధ్ర - పిఠాపురం : మండలంలోని లక్ష్మీ నరసాపురం గ్రామంలో పట్టపగలే చోరీ జరిగింది. ఇంట్లో ఎవరూ లేని సమ యంలో ఇంటి తాళాలు పగలగొట్టి 17 కాసుల బంగారం, 19 తులా ల వెండి, 1,20,000 నగదును గుర్తుతెలియని దుండగులు చోరీ చేశారు. ఇంటి యజమాని అయిన గంప త్రివేణి పోలీసులకు ఫిర్యాదు చేశారు. చోరీ విషయం తెలుసుకున్న పిఠాపురం నియోజకవర్గ జన సేన పార్టీ ఇన్చార్జ్ మర్రెడ్డి శ్రీనివాసరావు సూరి జరిగిన ఇంటికి వెళ్లి పరిశీలించి బాధితులకు ధైర్యం చెప్పారు. మర్రెడ్డి శ్రీనివాసరావు పోలీస్ అధికారులతో ఫోన్లో మాట్లాడి చోరీకి గురైన సొత్తును దొంగలను త్వరగా పట్టుకోవాలని విజ్ఞప్తి చేశారు. మాజీ సర్పంచ్ కర్రెడ్ల పద్మరాజు, సర్పంచ్ పడాల ఏడుకొండలు, కాల రాజు, పిల్లి శివ శంకర్, జవ్వాది ప్రసాద్, వెన్న జగదీష్, బొజ్జ లోవరాజు, పల్నాటి మధు, కంద సోమ రాజు, రామిశెట్టి సూరిబాబు, కొత్తం సుందరం, వేగిశెట్టి సూర్యా నిఖిల్ తదితరులు మర్రెడ్డి శ్రీనివాసరావుతో పాటు ఉన్నారు.

రైతులకు అందుబాటులో యూరియా

విశాలాంధ్ర - కొవ్వూరు : మండలం దొమ్మేరు గ్రామంలో తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ చేకూరి కీర్తి గురువారం దొమ్మేరు సొసైటీని పరిశీలించి, రైతులతో సమావేశం ఏర్పాటు చేసి యూరియా పై ఉన్న అపోహలను తొలగించుటకు రైతులతో నేరుగా మాట్లాడారు. వివిధ పంటలలో యూరియా వాడకం, దిగుబడులు గురించి రైతులను అడిగి తెలుసుకున్నారు. అధిక మోతాదులో యూరియా వాడడం వల్ల వచ్చే అనర్ధాలు గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రైతులు ప్రస్తుతం యూరియా అందుబాటులో ఉందని తెలియజేశారు.రైతులందరూ అవసరం మేరకు మాత్రమే యూరియా వాడాలని తెలియ చేసారు. రైతులకు అవసరమైన యూరియా నిల్వలు ఉన్నాయని యూరియా కొరత ఎక్కడా లేదని దొమ్మేరు సొసైటీలో పూర్తిస్థాయిలో ఎరువులు అందుబాటులో ఉన్నాయని రైతులకు అవగాహన కల్పించారు. దొమ్మేరు రైతులు పశువుల వైద్యుణ్ని నియమించాలని వాటర్ సంస్థ పరిష్కరించాలని , పలు సమస్యలు రైతులు కలెక్టర్‌కి విన్నవించుకున్నారు. తొందర్లోనే పరిష్కారం చేస్తానని కలెక్టర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత, తహశీల్దార్ ఎం దుర్గాప్రసాద్ , దొమ్మేరు వైస్ ప్రెసిడెంట్ కలగర సుబ్బారావు . వ్యవసాయఅధికారి ముళ్ళపూడి వెంకటరమణ , మండల వ్యవసాయ అధికారి గంగాధర్, దొమ్మేరు సొసైటి చైర్ పర్సన్ గారపాటి రామ కృష్ణ , పర్సన్ సిద్ధగని సావిత్రమ్మ, పర్సన్ తోట ముద్దులు బాబు తెలుగుదేశం నాయకులు మురమళ్ళ సత్య నారాయణమూర్తి రంగారావు, రైతులు, సంఘ కార్యదర్శి కరిబండి ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

వట్లూరులో మహిళపై కత్తితో దాడి చేసిన నిందితులు అరెస్టు

విశాలాంధ్ర ప్రతినిధి- ఏలూరు : ఆర్థిక ఇబ్బందులను అధిగమించేందుకు ఒక మహిళ మెడలో ఉన్న బంగారు ఆభరణాలను అపహరించే క్రమంలో ఆమెపై విచక్షణారహితంగా కత్తితో దాడి చేసి పరారైన కేసులో నలుగురు నిందితులను ఏలూరు త్రీ టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ మేరకు గురువారం ఏలూరులోని జిల్లా ఎస్పీ కార్యాల యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అద నపు ఎస్పి ఎన్.సూర్యచంద్రరావుతో కలిసి ఎస్పీ కే.ప్రతాప్ శివకిషోర్ నిందితుల వివరాలు వెల్లడించారు. పశ్చిమగోదావరి జిల్లా పెనుగొండ మండలంలోని సిద్ధాంతం గ్రామానికి చెందిన గంగులూరి రవితేజకు పెనుగొండ గ్రామానికి చెందిన సిద్ధాని నాగ దుర్గా భవానీలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారు. అయితే జీవనోపాధి నిమిత్తం ప్రస్తుతం పెదపాడు మండలం వట్లూరు గ్రామంలో భర్త నాగరాజుతో కలిసి నివాసం ఉంటున్న దుర్గాభవాని ఆర్థిక ఇబ్బందులు నుండి బయటపడేందుకు ఆమె ఇంటి వెనకే నివాసం ఉంటున్న సింగంశెట్టి మల్లేశ్వరమ్మ మెడలో ఉన్న బంగారు నాన్తాడు, నల్లపూసలు ఇతరత్రా బంగారు ఆభరణాలు అపహరించి పరారవ్వాలని ఇరువురు పథకం రచించారు. ఇందులో భాగంగానే ఈ విషయాన్ని దుర్గాభవాని భర్త నాగరాజుతో పాటు వీరికి సహకరించి చోరీ అనంతరం ఊరు దాటించేందుకు వీరి స్నేహితుడైన స్థానిక కండ్రికగూడెం ప్రాంతంలో నివాసం ఉంటున్న సింగలూరి సురేష్ అలియాస్ సన్నీకి చెప్పారు. అనుకున్నదే తడవుగా మల్లేశ్వరమ్మ కదలికలను భవాని గత రెండు నెలలుగా గమనిస్తూ రవితేజకు ఎప్పటికప్పుడు తెలియపరిచేది. అదేవిధంగా ఆమె ఒంటరిగా ఉండే సమయాలను సైతం పసిగడుతూ మల్లేశ్వరమ్మ ఇంటిపై రెక్కీ నిర్వహించారు. ఈ నేపథ్యంలో వీరి చోరీ పథకం అమలు చేసేందుకు ఈ నెల 14వ తేదీన మల్లేశ్వరమ్మ ఒంటరిగా ఉన్న విషయాన్ని గమనించి బంగారు ఆభరణాలను చోరీ చేసేందుకు రవితేజను ఏలూరు పిలిపించింది. అనుకున్నదే తడవుగా మల్లేశ్వరమ్మ ఇంట్లోకి వెళ్లిన రవితేజ ఆమె మెడలో ఉన్న బంగారు ఆభరణాలు అపహరించేందుకు ప్రయత్నించగా ఆమె ప్రతిఘటించింది. దీంతో రవి తేజ తన వెంట తెచ్చుకున్న కత్తితో ఆమెపై దాడి చేయడంతో మల్లేశ్వరమ్మ దగ్గరగా కేకలు వేయగా ఆ కేకలు విని బయటకు వచ్చిన ఎదురింటి మహిళ రేవతి సైతం ఈ హఠాత్పరిణామంతో బిగ్గరగా కేకలు వేసింది. దీంతో కంగారుపడిన రవితేజ తన ద్విచక్ర వాహనం, సెల్ఫోన్ వదిలి పరుగులు తీసి పరారయ్యాడు. దీంతో ఏలూరు డిఎస్పి డి శ్రావణ్ ఆధ్వర్యంలో ఏలూరు త్రీ టౌన్ సీఐ కోటేశ్వరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. నిందితుల కోసం మూడు బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా నిందితులు రవితేజ, నాగ దుర్గ భవాని, నాగరాజు, సురేష్ ఎర్టిగా కార్లో మినీ బైపాస్ మీదుగా పారిపోతుండడంతో సమాచారం అందుకున్న త్రీ టౌన్ పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకొని అరెస్ట్ చేశారు. కేసును ఎంతో చాకచక్యంగా వ్యవహరించి నిందితులను అరెస్టు చేసిన త్రీ టౌన్ సీఐ కోటేశ్వరరావు, ఎస్సైలు రాంబాబు, ప్రసాద్, సిబ్బందిని ఎస్పీ కిషోర్ అభినందించారు.

ప్రస్తుత రాజకీయ పార్టీలలో అందరూ నాయకులే.. కానరాని కార్యకర్తలు..

విశాలాంధ్ర - రాజమండ్రి రూరల్ : ఒకప్పుడు ఏ గ్రామానికైనా ఒక్కొక్క పార్టీకి ఒక్కొక్క నాయకుడు ఉండేవాడు. ఆయన వెంట తిరిగే పంచాయతీ సభ్యు లు సైతం కార్యకర్తలగానే చలామణి అవుతూ, ఆయనకు పదవి వస్తే తన కుటుంబ సభ్యులకు పదవి వచ్చినట్లు, ఆయన అభివృద్ధి చెందితే తాను అభి వృద్ధి చెందినట్లు భావించేవారు. ఏదైనా చిన్నాచితక సమస్య వచ్చినప్పుడు ఆయన (గ్రామ నాయకుడు) ద్వారా పరిష్కరించుకుంటుండేవారు. ప్రస్తుతం సోషల్ మీడియా దయతో ప్రతి ఒక్కరూ నాయకులుగా ఫీల్ అయిపోతున్నారు. ఎవరికి వారు తమ స్థాయి ఏమిటి? ఎందుకు పనికొస్తాము? ఎందరిని ప్రభా వితం చేసి ఎన్ని ఓట్లు వేయించగలం? కనీసం తనతో పాటు వచ్చే సహచర కార్యకర్తలకు టీ నీళ్లు పోయించగలమా? అన్న కనీస ఆలోచన లేకుండా ఫేస్‌బుక్, వాట్సాప్, ట్విట్టర్ లలో ప్రచారాలు చేసుకుంటూ రోజులు గడిపే స్తున్నారు. నడిరోడ్డుపై పుట్టిన రోజులు, మూడు రొట్టెలు ఆరు పండ్లు పెద్దలకు, చాక్లెట్లు బిస్కెట్లు పిల్లలకు, మరో 100 రూపాయలు సాయం ఒకరికి చేసేసి, లక్షలాది రూపాయలు సాయ మందించినట్లు విస్తృత ప్రచారాలు చేసుకోవడం చూస్తుంటే జనాలు ఫక్కున నవ్వు కుంటున్నారు. చిన్నాచితకా పత్రికలలో వచ్చే వార్తలను చూసి, ఏది నిజామో? ఏది అబద్ధమో? తెలియక అస్పష్టం చుకుం టున్నారు. దీనికి తోడు ప్రభుత్వ విధానాలు కూడా వీరి ప్రచార పిచ్చిని మరింత పెంచి పోషిస్తున్నాయి. ఒకప్పుడు గ్రామీణ ప్రాంతాల్లో పాడిపంట చేసుకుంటూ గౌరవప్రదంగా బ్రతికే సన్నచిన్న కారు రైతు కుటుంబాలు, తమ పిల్లలకు పెళ్లిపేరంటాలు చేసి ఆస్తి పంపకాలు జరిగి, ఆదాయాలు తగ్గిపో వడంతో వృద్ధాప్య పింఛన్లు వంటి పథకాలు తీసుకు న్నప్పుడు, తమ కంటే చిన్న కుటుంబాల నుంచి వచ్చి వీరి సొంత సొమ్ము ఇస్తు న్నట్లు చేస్తున్న హడావుడి చూసి లబ్ధిదారులు సిగ్గుతో తలదించుకుంటున్నారు. ఏది ఏమైనా ఇలాంటి పోకడలతో భవిష్యత్తులో ఆయా పార్టీలకు కరపత్రాలు పంపిణీ చేసే కార్యకర్తలు కూడా కరువయ్యే ప్రమాదముందనడంలో సందేహం లేదు.

వాహన దారుల సంక్షేమానికి 'వాహన మిత్ర' : కలెక్టర్ షన్మోహన్ సగిలి

విశాలాంధ్ర - కాకినాడ : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆటో, మోటార్ క్యాబ్, మక్సీక్యాబ్ వాహన దారుల సంక్షేమం కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వాహన మిత్ర ద్వారా 15,000 రూపాలు ఆర్థిక సహాయం అక్టోబర్ 1వ తేదీన అందించడం జరుగుతుందని కాకినాడ జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పథకం ద్వారా ఆటో, మోటార్ క్యాబ్, మ్యాక్సి క్యాబ్ వాహనదారులకు ఆర్థిక సహా యాన్ని అందించనున్నట్లు తెలిపారు. ఈ పథకం ద్వారా గతంలో లబ్ది పొందిన వాహనదారులకు వారు ఇచ్చిన బ్యాంకు ఖాతాల్లోకి నేరుగా నగదు జమ చేయబడుతుందని, కొత్తగా దరఖాస్తు చేసుకొనేవారు ఈ నెల 19 తేదీ లోపల గ్రామ సచివాలయంలో దరఖాస్తు చేసుకోవాలని, కొత్త దరఖాస్తులను ఈ నెల 22వ తేదీన మండల స్థాయిలో, 24వ తేదీన జిల్లా స్థాయిలో పరిశీలన చేసి అర్హత కలిగిన లబ్ధిదారులకు 2025 అక్టోబరు 1వ తేదీన వారి బ్యాంకు ఖాతాలో నగదు జమ చేయ బడుతుందని కాకినాడ జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి తెలిపారు. వాహనదారులు వేరే వారికి అమ్మిన వాహనం బదిలీ చేసుకోని వారికి, క్రొత్తగా వాహనము కొనుగోలు చేసుకొని బదిలీ లేదా రిజిస్ట్రేషన్ చేసు కోని దరఖాస్తుదారులకు రెండు విడత ఆర్థిక సహాయం అందిచే టప్పుడు వారి దరఖాస్తులను పరిశీలించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ పథకం ద్వారా వాహనదారుల ఆర్థిక స్థితిని బలోపేతం చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి ఆ ప్రకటనలో వివరించారు.

అవగాహన కోసమే మన డబ్బులు మన లెక్కలు ప్రోగ్రాం

విశాలాంధ్ర - సామర్లకోట : మండలంలో రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన మన డబ్బులు మన లెక్కలు అనే కార్యక్రమం మొదటి పైలట్‌గా ప్రకటించిన సామర్లకోట మండలంలో 5 గ్రామాలు అయినా పండ్రవాడ, బోయనపూడి, మాధవపట్టణం వేట్లపాలెం గ్రామైక్య సంఘములో ఏపీఎం జగదీశ్వరి ప్రారంభించారు. సభ్యులు ప్రతి నెల కడుతున్న పొదుపులు మరియు వారు తీసుకుంటున్న అప్పులు వివరాలు అన్ని కూడా మన డబ్బులు మన లెక్కలు అనే యాప్ ద్వారా తెలుసుకోవచ్చని ప్రతి ఒక సంఘం సభ్యులకి పూర్తి పారదర్శకంగా ఉండాని ఉద్దేశ్యంతో ఈ పథకం ప్రభుత్వం ప్రవేశపెట్టడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిపి ఎం అశోక్ భరత్, ఏపీఎం ఇందిర, మన డబ్బులు మన లెక్కలు ఈటీఎంలు కుసుమ, కళవతి, మండలం ఏపీఎం జగదీశ్వరి, చైతన్య, రమేష్, శాంతి, చినబాబు పాల్గొన్నారు.

"స్వస్త్ నారీ స్వశక్త్ పరివార్ అభియాన్" కార్యక్రమం

విశాలాంధ్ర - కడియం : కేంద్ర ప్రభుత్వం మహిళల ఆరోగ్య సంరక్షణ కొరకు ఏర్పాటు చేసిన "స్వస్థ్ నారి స్వశక్త్ పరివార్ అభియాన్" కార్యక్రమాన్ని మహిళలంతా సద్వినియోగపరుచుకోవాలని వైద్యాధికారులు డాక్టర్ ఎన్.జెస్సీ సుప్రియ, డాక్టర్ ఎం.మణిజ్యోత్స్న అన్నారు. గురువారం కడియం లో గ్రామ సర్పంచ్ మోసిగంటి సత్యవతి, దుళ్లలో సర్పంచ్ కొండపల్లి పట్టియ్య పర్యవేక్షణలో వైద్యశిభిరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళల ఆరోగ్య సమస్యలు రక్తపోటు మధుమేహం రొమ్ము కాన్సర్, నోటి కాన్సర్, గర్భాశయ కాన్సర్ వంటి వాటికి స్క్రీనింగ్, మానసిక వ్యాధులకు కౌన్సిలింగ్, క్షయ వ్యాధులకు పరీక్ష, చికిత్స, వయోవృద్ధులు, కిషోర బాలికలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. మహిళలు తీసుకోవలసిన జాగ్రత్తలు, పోషకాహారం గురించి అవగాహన కల్పించుట, రోగులకు అవసరమగు పరీక్షలు నిర్వహించి మం దులు అందించడం, మెరుగైన చికిత్స కొరకు రిఫర్ చేయడం జరుగుతుందని వైద్యాధికారులు తెలిపారు. కడియంలో 146 మందికి, దుళ్లలో 107 మందికి వైద్య సేవలు అందించారు. ఈ శిబిరాల్లో వైద్య సిబ్బంది, ఆశాలు పాల్గొన్నారు.

మహిళల ఆరోగ్య అవగాహనకు ప్రత్యేక శిబిరాలు

విశాలాంధ్ర - మండపేట : ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పుట్టిన రోజు సందర్భంగా మండపేట ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో 7, 8వ వార్డులలోని అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (యూపీహెచ్‌సీ)లో స్వస్థ నారీ-సశక్త్ పరివార్ అభియాన్ పేరిట ప్రత్యేక శిబిరం నిర్వహించారు. సెప్టెంబర్ 17న ప్రారంభమైన ఈ శిబిరాలు అక్టోబర్ 2 వరకూ కొనసాగనున్నాయి. ఇందులో భాగంగా అర్బన్ హెల్త్ సెంటర్‌లో మహిళలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. మహిళలకు రక్తపోటు, మధుమేహం, నోటి, రొమ్ము, గర్భాశయ క్యాన్సర్, క్షయవ్యాధి వంటి ప్రధాన అసంక్రమిత వ్యాధుల స్క్రీనింగ్ పరీక్షలతో పాటు మానసిక ఆరోగ్య సేవలు, వయోవృద్ధుల ఆరోగ్య పరీక్షలు, మాతా శిశు సేవలు, పోషకాహార సూచనలు అందించారు. వైద్యురాలు డాక్టర్ రమ్యలక్ష్మి మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యంగా ఉంటే కుటుంబమంతా ఆరోగ్యంగా ఉంటుందన్నారు. చిన్న చిన్న అనారోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. అంగన్వాడి టీచర్లు బి అనంత లక్ష్మి, కె శ్యామల బాలింతల ఆహారపు విధానం, పోషకాహార కిట్ల వివరాలు స్పష్టంగా వివరించారు. ఈ కార్యక్రమంలో 6, 8 వార్డుల వార్డు టీడీపీ ఇన్ చార్జిలు చాపల వీరబాబు, పెందుర్తి ప్రదీప్ కుమార్, ముమ్మిడివరపు నారాయణరావు (బిఎల్ఎ), 7వ వార్డు కౌన్సిలర్ సవరపు సతీష్, వార్డు నాయకులు గంధం వెంకన్న, అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, ఐసీడీఎస్ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, మహిళా ఆరోగ్య సహాయకులు (ఎంపీహెచ్ఏ)లు, మహిళలు పాల్గొన్నారు.

సిఆర్ చిత్రపటానికి నివాళులు

విశాలాంధ్ర - రావులపాలెం : అనారోగ్యంతో ఇటీవల మరణించిన రావులపాలెం గ్రామానికి చెందిన కప్పల వరప్రసాద (సిఆర్) చిత్రపటానికి గురువారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి మరియు మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు పూలమాలలు వేసి గౌరవ నివాళులు అర్పించారు. ఈ విషాద సమయంలో వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసి ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర -కొవ్వూరు: మున్సిపల్ కార్మికులందరికీ పి.ఆర్.సి జీతాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఎ.పి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్(సిఐటియు) కొవ్వూరు కమిటీ ఆధ్వర్యంలో గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయం నుండి పారిశుద్ధ ఇంజనీరింగ్ కార్మికులు విజయ్ విహార్ సెంటర్ మీదుగా అల్లూరి విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ గౌరవ అధ్యక్షులు ఎం. సుందర్ బాబు అధ్యక్షులు భూపతి రవీంద్ర రావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉద్యోగులు ఉపాధ్యాయులతో పాటు లక్షలాదిమంది ఒప్పంద కార్మికులు 12వ పి ఆర్ సి కోసం ఎదురుచూస్తున్నారని 11వ పి ఆర్ సి గడువు పూర్తయి రెండు సంవత్సరాలు అయినప్పటికీ ఇంతవరకు 12వ పి.ఆర్.సి కమిటీని వేయలేదని ఇప్పటికైనా తెలుగుదేశం కూటమి ప్రభుత్వం 12వ పిఆర్సిని వెంటనే ఏర్పాటు చేయాలని, మున్సిపల్ కార్మికులందరికీ జీతాలు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత జులైలో జరిగిన సమ్మె కాలానికి జీతం చెల్లిస్తావని ప్రభుత్వం హామీ ఇచ్చి నేటికీ జీతం చెల్లించలేదన్నారు, గతంలో 17 రోజుల సమ్మె జరిగిన సందర్భంగా నాటి ప్రభుత్వం 10 సంవత్సరాలు సర్వీస్ ఉన్న వారికి రిటైర్మెంట్ చేస్తే 75 వేల రూపాయలు ఆర్థిక సహాయం క్రింద చెల్లిస్తామని, 10 కంటే ఎక్కువ సంవత్సరాలు ఉంటే ఒక్కో ఏడాదికి అదనంగా 2000 ఇస్తామని, దహన సంస్కారాలకు 15000 నుండి 20వేలకు పెంచుతావని, ఎక్స్ గ్రేషియో 5 లక్షల నుండి ఏడు లక్షలకు పెంచుతామని మున్సిపల్ పారిశుధ్య మరియు ఇంజనీరింగ్ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేస్తామని, పర్మినెంట్ వారికి డిఏ బకాయిలు సరెండర్ లీవ్స్ ఎన్కాష్మెంట్ చేస్తానని వ్రాతపూర్వకంగా ఇచ్చిన హామీలకు నేటికీ జీవోలు జారీ చేయలేదన్నారు. ఇతరులు ఎవరూ చేయలేని విధులు నిర్వహిస్తున్న మున్సిపల్ పారిశుధ్య ఇంజనీరింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని,మునిసిపాలిటీలలో దశాబ్దాల తరబడి పనిచేస్తున్న ఎన్.ఎం.ఆర్, బదిలీ, కోవిడ్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం చెల్లించకుండా వెట్టిచాకిరి చేయిస్తున్నారు. కేవలం 12000 లేదా 13వేల రూపాయలు చెల్లించి చేతులు దులిపేసుకుంటున్నారని వీరితో పాటు పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు 21 వేల రూపాయలు జీతం చెల్లిస్తూ వీరికి మాత్రం తీరని అన్యాయం చేస్తున్నారు. పట్టణాల విస్తరణ మేరకు సిబ్బంది సంఖ్యను పెంచకుండా పనిచేస్తున్న కార్మికులపై అదనపు భారం మోపుతున్నారు. మున్సిపల్ కార్మికుల ఎదుర్కొంటున్న న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని గత 14 నెలలుగా ప్రభుత్వానికి మొరపెట్టుకుంటున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని. ప్రస్తుతం దసరా, దీపావళి వంటి పండుగలు వస్తున్నాయి. ఈ సందర్భంలోనైనా మునిసిపల్ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించి కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పూజారి వాసు కారంకి దుర్గాప్రసాద్ చిట్టే బత్తుల రాజశేఖర్ చిట్టే బత్తుల రాజేంద్ర,ఎస్ రాజు, అల్లం వెంకటలక్ష్మి మీసాల వరలక్ష్మి అల్లం వాడే పూర్ణ కారంకి తిరుమల టి సాయమ్మ కళ్యాణి వీర్రాజు కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం కోసం వీఆర్ఏల ధర్నా

విశాలాంధ్ర - ఏలేశ్వరం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం పిలుపు మేరకు విఆర్ఎలకు పే స్కేల్ అమలు చేయాలని, అర్హులైన వీఆర్ఏలకు వీఆర్వో అటెండర్, వాచ్మెన్, డ్రైవర్లుగా పదోన్నతి కల్పించాలని డిమాండ్ చేస్తూ గురువారం స్థానిక మండల తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వీఆర్ఏ సంఘ సభ్యులు మాట్లాడుతూ తమ దీర్ఘకాల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం పిలుపుమేరకు తాము కూడా ఈ ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నట్లు తెలిపారు. నామిని వీఆర్ఏలకు క్రమబద్ధీకరణ చేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం మండల తహసిల్దార్‌కు వినతి పత్రంను అందజేశారు.

గ్రామాలలో రెండోరోజు వైద్య సేవలు

విశాలాంధ్ర - ఏలేశ్వరం : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా చేపట్టిన స్వస్థ్ నారి సశక్త్ పరివార్ అభయాన్ కార్యక్రమం రెండవ రోజు ఏలేశ్వరం మండ లంలో జె అన్నవరం గ్రామంలో 120 మంది మహిళలకు వివిధ రకాలైన ఆరోగ్య సేవలను నిర్వహించి అవసరమైన వారికి మందులను అందజేశారు. వైద్యులు కే సంతోష్ వినీల్, సిహెచ్ పవన్ కుమార్ వైద్య సేవలు అందించారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ సూర్య కుమారి ఆధ్వర్యంలో అంగన్వాడి కార్యకర్తలు వివిధ రకాల పౌష్టిక ఆహారానికి సంబంధించిన స్టాల్స్‌ను ఏర్పాటు చేసి మహిళలకు పౌష్టిక ఆహారంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో స్త్రీలు తమ ఆరోగ్య సమస్యలను బయటకు చెప్పుకోలేక అనేక ఇబ్బందులు పడుతున్నారని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించి ఈ కార్యక్రమాన్ని అక్టోబర్ రెండవ తేదీ వరకు ప్రతి గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహిం చునట్లు ఆయన తెలిపారు. కావున గ్రామీణ ప్రాంత మహిళలు తమ ఆరోగ్య సమస్యలను వైద్యలకు తెలియజేయవలసిందిగా ఆయన కోరారు. ఈ కార్యక్ర మంలో గ్రామ సర్పంచ్ భాజంకి కన్నారావు, కూటమి నాయకులు అలర్క రాజు, కాలారి శ్రీను, ఎంపీటీసీ కాలారి సత్యనారాయణ, కార్యదర్శి కారు వెంకటరమణ, వైద్య శాఖ సిబ్బంది సిహెచ్ఓ పీ మాణిక్య కుమారి, హెల్త్ సూపర్వైజర్ టీ వీరన్న, మహిళ ఆరోగ్య పర్యవేక్షకురాలు కే దైవ కృప, హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్ పిలు, ఆశాలు తదితరులున్నారు.

చేదువాడ గ్రామంలో 'స్వస్థ నారి సశక్తి పరివార్ అభియాన్'

విశాలాంధ్ర - కాజులూరు : కాజులూరు మండలం చేదువాడ హైస్కూల్ పరిధిలో స్వస్థ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం ఎంపీడీవో జే రాంబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వైద్య శిబిరాలు నిర్వహించి, ప్రజలకు క్యాన్సర్ స్కానింగ్, మధుమేహం, రక్తపోటు, ఇమ్యునైజేషన్ బిపి స్కానింగ్, రక్తదానం అవగాహన మరియు స్త్రీలకు సంబంధించిన వివిధ రకాలైన పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో జె రాంబాబు మాట్లాడుతూ, ప్రజలు అందరూ ప్రభుత్వం చేపడుతున్న ఈ వైద్య శిబిరాలు అనారోగ్య సమస్యలకై ప్రజలు దీనిని వినియోగించుకోవాలని ఆయన కోరారు. అనంతరం దుగ్గుదూరు ప్రాథమి మెడికల్ ఆఫీసర్ వై సుప్రియ, స్వాతి మాట్లాడుతూ, పాఠశాల విద్యార్థులకు మరియు గ్రామ ప్రజలకు హైజిన్, రక్తదానం, పోషణ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం వివిధ రకాల అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారిని పరీక్షించి తగిన సలహాలు సూచించారు. ఈ కార్యక్రమంలో చేదవాడ సర్పంచ్ గంజా దేవి, రామచంద్రపురం ఏఎంసి డైరెక్టర్ రెడ్డి శేషారావు, టిడిపి బీసీ సేల్ ఉపాధ్యాయులు గుబ్బల నాగేంద్ర కుమార్, పిహెచ్‌సి సిబ్బంది, జనసేన నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

నిమ్మకాయల మృతి కార్మికులకు, సమాజానికి తీరని లోటు : పోరుమామిళ్ల

విశాలాంధ్ర - అమలాపురం : మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నిమ్మకాయల శ్రీనివాస రావు మృతి కార్మికులకే కాక ఈ సమాజానికి, కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటు అని ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోరుమామిళ్ల సుబ్బారాయుడు అన్నారు. అంతేకాకుండా ఉద్యోగంతో పాటు నిబద్ధతగల మంచి వ్యక్తి అని , ఉద్యోగుల జీతభత్యాలతో పాటు కార్మికుల సమస్యల పట్ల నిరంతరం పోరాడిన వ్యక్తి అని, మానవీయకోణం నుండి ఈ సమాజాన్ని చూసే వాడిని మన మున్సిపల్ వర్కర్స్ యూనియన్ మరింత బలోపేతం చేసినప్పుడే ఆయనకు ఘన నివాళి అని, ఆయన వదిలి వెళ్ళిన ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాలని పోరుమామిళ్ల పిలుపునిచ్చారు. బుధవారం అమలాపురం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఉండవల్లి గోపాలరావు గారి అధ్యక్షతన జరిగిన దివంగత నిమ్మకాయల శ్రీనివాసరావు సంతాప సభలో సిపిఐ జిల్లా కార్యదర్శి దేవ రాజేంద్రప్రసాద్, అమలాపురం మున్సిపల్ చైర్ పర్సన్ రెడ్డి సత్య నాగేంద్ర మణి, మున్సిపల్ కమిషనర్ నిర్మల్ కుమార్, తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు భాస్కర్ల రామకృష్ణ, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొండే రామకృష్ణ, శీలం వెంకటేష్, గుడాల వెంకటరమణ, కురసా నాగేశ్వరరావు, కొప్పుల బాబి, పలివెల రాంబాబు తదితరులు మాట్లాడారు. ఈ సంతాప సభలో పట్టణ ప్రముఖులు, ప్రజలు, మున్సిపల్ వర్కర్స్ పెద్ద ఎత్తున పాల్గొన్నారు.